ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక -121 | శుక్రవారం 30 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati







### పార్లమెంట్ ముందుకు

## ఆర్థిక సర్వే

**జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి**

**ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 29 :**

దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం తెలిసిందే. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా (మిగతా 2లో)



## ప్రపంచానికి భారత్ ఆశాకిరణం

**దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు....ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ**

**రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని వ్యాఖ్య**

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 29 :**

పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమ య్యాయి. గురువారం పార్లమెంట్‌సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తాము మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ‍ూష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్ధిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్- పెర్ఫామ్- ట్రాన్స్ ఫామ్ (మిగతా 2లో)

### రాయలసీమ నీళ్లకై

## వైసీపీ యుద్ధం

**ఫిబ్రవరి 5న పోతిరెడ్డిపాడు వద్ద వైసీపీ మహా ధర్నా...**

**ఎత్తిపోతల పథకం నిలిపివేతకు చీకటి ఒప్పందం ఆరోపణ..**

**చంద్రబాబు,రేవంత్ రెడ్డి చేతులు కలిపారంటూ బుగ్గన సంచలన వ్యాఖ్యలు..**

**గ్రేటర్ రాయలసీమ సాధనకై పోరాటానికి వైసీపీ సిద్ధం..**

**కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శలు..**



**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 29 :**

ఏపీ రాజకీయాల్లో ఉత్కంఠభరిత పరిణామాలు చోటు చేసుకుంటున్న వేళ, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ కూటమి ప్రభుత్వంపై నేరుగా యుద్ధానికి దిగుతోంది. రాయలసీమ నీటి హక్కులను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఫిబ్రవరి (మిగతా 2లో)

### ఎవరికోసం మళ్లీ

## పాదయాత్ర



**గతంలో అధికారం ఇస్తే ఏం చేశావు..**

**రుషికొండను బోడిగుండు చేశావు..**

**మద్య నిషేధం పేరుతో ఏరులై పారించావ్..**

**వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకటనపై మండిపడ్డ షర్మిల..**

**విజయవాడ (తెలుగోడు), జనవరి 29 :**


జగన్ పాదయాత్ర ఇప్పుడు ఎందుకు... అధికారం కోసమే కదా... అని కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. అధికారం ఇస్తే.. జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర ప్రకటనపై వైఎస్ షర్మిల స్పందించారు. వైఎస్సార్ జలయజ్ఞం పేరుతో చేపట్టిన ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఎన్నికల్లో (మిగతా 2లో)

### అశ్రునయనాల మధ్య

## అజిత్ అంత్యక్రియలు

**ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి**



**ముంబై (తెలుగోడు), జనవరి 29 :**

అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ (మిగతా 2లో)



### పొగాకుపై అధిక పన్నులతో

## రైతన్నలకు నష్టం

**వైసీపీ అధినేత జగన్‌కు రైతన్నల వినతిపత్రం**



**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 29 :**

కేంద్ర ప్రభుత్వం వర్జీనియా పొగాకు, సిగరెట్లపై విధించిన అధిక ఎక్సైజ్ డ్యూటీ, జిఎస్‌టి పెంపుతో తీవ్రంగా నష్టపోతున్నామని వర్జీనియా పొగాకు రైతులు తెలిపారు. ఈ మేరకు తాడేపల్లిలోని వైసిపి కేంద్ర (మిగతా 2లో)

### తిరుమల లడ్డూలో జంతు

## కొవ్వు లేదన్న సిట్

**దీనిపై చంద్రబాబు ఎందుకు నోరు మెదపరన్న లక్ష్మీ పార్వతి**

**అమరావతి (తెలుగోడు), జనవరి 29 :**



తిరుమల లడ్డూపై సిట్ చార్జిషీటు చంద్రబాబుకు అవమానమనివైసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ పార్వతి విమర్శించారు. దీనిపై లోకేష్, వపన్ కూడా పచ్చి అబద్దాలు చెబుతున్నారని పేర్కొన్నారు. బోలేబాబా డెయిరీకి అనుమతి నిచ్చింది చంద్రబాబని, కోట్లాది మంది యాత్రికుల (మిగతా 2లో)

### అమ్మ ప్రేమకు

## వన్య ప్రాణుల వందనం

**విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 29 :**

రాజకీయాల్లోనే కాదు, వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, మానవత్వానికి పెద్దపీట వేయడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. విశాఖ పర్యటనలో భాగంగా ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించిన ఆయన, అరుదైన రీతిలో తన మాతృప్రేమను, ప్రకృతి పట్ల తనకున్న నిబద్ధతను చాటారు.తన తల్లి శ్రీమతి అంజనా దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, (మిగతా 2లో)



### జగన్‌ను ఎదుర్కోలేక

## దేవుడి ప్రతిష్టతో చెలగాటం

**తిరుమల లడ్డూ పేరుతో దుష్ప్రచారం..**

**సిబిఐ చార్జిషీట్‌తో బట్టబయలైన అబద్ధపు రాజకీయం..**

**కోట్లాది భక్తుల మనోభావాలప రాజకీయ దాడి..**

**చంద్రబాబు, పవన్ క్షమాపణ చెప్పాలి... మాజీ మంత్రి రోజా..**



**నగరి (తెలుగోడు), జనవరి 29 :**

తిరుమల లడ్డూలో జంతు కొవ్వు కలిసిందంటూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు చేసిన ప్రచారం పూర్తిగా తప్పుడు దుష్ప్రచారమని మాజీ మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన సీబీఐ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చార్జిషీట్ ద్వారా నిజాలు స్పష్టంగా వెలుగులోకి వచ్చాయని ఆమె పేర్కొన్నారు.నగరిలో మీడియాతో మాట్లాడిన ఆర్కే రోజా, వైయస్ జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ఆయన ప్రతిష్టను దెబ్బతీయాలనే నీచ ఉద్దేశంతోనే ఈ దుష్ప్రచారానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు పాల్పడ్డారని (మిగతా 2లో)

## నేతన్న జీవితాల్లో వెలుగు

**ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్..**

**మగ్గానికి 200ల యూనిట్లు, మరమగ్గాలకు 500ల యూనిట్లు ఫ్రీ**

**1.03లక్షల కుటుంబాలకు నేరుగా లబ్ధి..**

**నెలకు రూ 1800, ఏడాదికి రూ 21600 ఆదా..**

**రూ 85 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వ భరోసా..**

**పెన్షన్, నూలు రాయితీ, టెక్స్‌టైల్ పార్కులతో చేనేతలకు బలం..**

**మంత్రి సవిత..**



**అమరావతి (తెలుగోడు), జనవరి 29 :**

రోజంతా మగ్గం ముందు కూర్చుని చేతులతోనే జీవనాన్ని నేసే నేతన్నకు విద్యుత్ బిల్లు పెద్ద భారం. పెరిగిన ఖర్చులు, తగ్గిన ఆదాయాలతో చేనేత వృత్తిని వదిలేయాల్సిన పరిస్థితుల్లో ఉన్న వేలాది కుటుంబాలకు కూటమి ప్రభుత్వం కీలక ఊరటనిచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ప్రకటించారు.ఈ పథకం కింద మగ్గం ఉన్న నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గాలు ఉపయోగించే చేనేత కార్మికులకు నెలకు 500 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందించనున్నారు. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా నేతన్న కుటుంబాలకు నేరుగా ఆర్థిక ఊరట లభించనుంది.ఈ పథకం అమలుతో మగ్గం వాడే నేతన్నకు నెలకు సగటున రూ.720, ఏడాదికి రూ.8,640 వరకు ఆదా కానుంది. మర మగ్గాలు ఉపయోగించే చేనేత కార్మికులకు నెలకు రూ.1,800, ఏడాదికి రూ.21,600 వరకు ఆర్థిక లబ్ధి కలుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 93 వేల మగ్గాల కుటుంబాలు, 10,534 మర మగ్గాల కుటుంబాలు కలిపి మొత్తం 1,03,534 కుటుంబాలకు ఈ పథకం వర్తించనుందని వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం ఏడాదికి రూ.85 కోట్లకు పైగా ఖర్చు చేయనుందని పేర్కొన్నారు.చేనేత రంగాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వరుస నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి సవిత తెలిపారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు నెలకు రూ.4,000 పెన్షన్ అందిస్తుండగా, రాష్ట్రంలో ఇప్పటికే 87,280 మంది నేతన్నలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడంతో ఒక్కో నేతన్నకు ఏడాదికి రూ.12,000 అదనపు ఆదాయం లభిస్తోందన్నారు. ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు గడిచిన రెండు నెలల్లో రూ.7 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. త్రిఫ్ట్ ఫండ్ తొలి విడతగా రూ.1.67 కోట్లను మంజూరు చేయగా, ఎన్‌హెచ్‌డీసీ ద్వారా నూలుపై 15 శాతం రాయితీ అందిస్తున్నట్లు చెప్పారు. నేతన్నలకు ఇచ్చే ప్రాసెసింగ్ (మిగతా 2లో)

# రాయలసీమ నీళ్లకై వైసీపీ యుద్ధం

(మొదటి పేజి (తరువాయి)



5న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద భారీ ధర్నా, బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ నేతలతో సమావేశం నిర్వహించి కార్యాచరణను ఖరారు చేశారు. ఈ సమావేశంలో మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమని, సీమ ప్రజల సాగు మరియు త్రాగునీటి అవసరాల కోసం వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా వెనుక నుండి నీటిని తరలించే ఏర్పాట్లు చేశామని చెప్పారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సీమకు నీరు చేరుతుండగా, అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రాంతానికి ప్రాజెక్టులు నిర్మించుకుంటోందని పేర్కొన్నారు. సీమకు వస్తున్న నీటిని అడ్డుకునేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని బుగ్గన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కీలక అంశంపై ఏపీ మంత్రులు ఒక్కరూ నోరు మెదపకపోవడం సీమ ప్రజల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గ్రేటర్ రాయలసీమ కోసం ఎత్తిపోతల పథకం సాధించేవరకు వైసీపీ పోరాటం ఆగదని స్పష్టం చేసిన బుగ్గన, చంద్రబాబు ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేయాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమానికి పార్టీ సిద్ధమైందని ప్రకటించారు. అవసరమైతే రోడ్లెక్కి పోరాడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉందని, ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బుగ్గన విమర్శించారు. తిరుమల శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు సీబీఐ విచారణలో అసత్యమని తేలినప్పటికీ, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా రాజకీయాలు చేశారని తీవ్రంగా తప్పుబట్టారు. ఫిబ్రవరి 5న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద జరిగే ఈ నిరసన కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, గ్రేటర్ రాయలసీమ వాసులంతా కదిలిరావాలని, సీమ నీటి హక్కుల కోసం ఒక్కటిగా నిలవాలని బుగ్గన పిలుపునిచ్చారు.

# అశ్రునయనాల మధ్యఅజిత్ అంత్య క్రియలు

(మొదటి పేజి (తరువాయి)



అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఎపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. అయితే ఈ అనుమానాలను శరద్ పవార్ తోసిపుచ్చారు.

# భారత్ ఆశాకిరణం

(మొదటి పేజి (తరువాయి)

అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

# ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర

(మొదటి పేజి (తరువాయి)

హామీ ఇచ్చిన జగన్... ఆ తర్వాత వాటిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మాట్లాడారు. మద్యం మాఫీ అన్న వ్యక్తి... మద్యాన్ని ఏరులై పారించి, నకిలీ మద్యంతో రూ.కోట్లు గడించారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. 'రిషికొండ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడి గుండు అయ్యింది. జగన్‌కు అధికారం ఇస్తే.. ప్రజలకు ఏం చేశారు.
ప్రజల్లో ఉన్నారా, కనీసం వారి నాయకులకు కూడా అపాయింట్‌మెంట్ ఇచ్చారా..?. సీఎంగా అసలు జనాల్లోకి ఆయన ఎప్పుడు వచ్చారు. ఎన్నికలకు ముందు సిద్ధం సభలతో హడావుడి చేశారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే జగన్ ఏం చేద్దామని అనుకుంటున్నారు. ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే.. ఆయనకు అధికారం ఇచ్చి చూడండి అని అబ్రహం లింకన్ అన్నారు. అధికారంలో ఉన్న జగన్ పని తీరు మనమంతా చూశాం' అని వైఎస్ షర్మిల విమర్శించారు. జగన్‌కు అధికారం సూట్ కాలేదు.. ఆయన నైజం మారాలి.. ఆయనలో మార్పు రావాలని షర్మిల అన్నారు. 'జగన్‌లో స్వార్థం తగ్గి ప్రజలకు సేవ చేసే గుణం రావాలి. అప్పటి వరకు దేవుడు కరుణించడు.. ప్రజలు కూడా ఆదరించరు. 2027 జూలైలో జగన్ పాదయాత్ర చేస్తే.. ఇప్పుడు ఎందుకు ప్రకటన చేయడం. మేము ఇప్పుడు యాత్ర చేస్తున్నాం కాబట్టి ప్రకటించాం. జగన్ ఉపాధి హామీ పథకం కోసం, కూలీల కోసం యాత్ర ఎందుకు చేయడం లేదు. మంద్రేగా కోసం మేము కూలీలకు అండగా నిలిచాం. జగన్ పాదయాత్ర ఎందుకోసం, ఎవరి కోసం.. ప్రయోజనం ఏంటో చెప్పాలి' అని వైఎస్ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

# పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే

(మొదటి పేజి (తరువాయి)

చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది. అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950–51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8–7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025–2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2024–2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8శాతం. 2025–2026 ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉంటుందని సర్వే అంచనా వేసింది. అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. 2026–2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవు తుందని అంచనా వేసింది. వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయరంగం కీలకపాత్ర పోషిస్తుంది. దేశీయంగా తయారీ, ఎగుమతులు ఎలక్ట్రానిక్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇందులో మొబైల్ తయారీ కీలకం. పదేళ్లలో ఉత్పత్తి విలువ 30 రెట్లు పెరిగి.. రూ.18వేల కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ సేవల విషయంలో గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గుతోంది. ఇటీవల భారత్–ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ గురించి ప్రస్తావించింది.

# జగన్‌ను ఎదుర్కోలేకే
# దేవుడి ప్రతిష్టతో చెలగాటం

(మొదటి పేజి (తరువాయి)

మండిపడ్డారు. కోట్లాది మంది హిందువులు ఆరాధించే తిరుమల శ్రీనివాసుడి పవిత్రతను కూడా రాజకీయ లబ్ధి కోసం కించపరిచారని తీవ్ర విమర్శలు గుప్పించారు.
సీబీఐ సిట్ చార్జిషీట్ స్పష్టంగా తిరుమల లడ్డూ తయారీలో జంతు కొవ్వు ఉపయోగించలేదని నిర్ధారించినప్పటికీ, టీడీపీ––జనసేన నేతలు ఇంకా అదే అబద్ధపు ప్రచారాన్ని కొనసాగించడం దుర్మార్గమని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాయితీగా విచారణకు ఎదురొడ్డి నిలబడి చట్టపరంగా నిరూపించుకున్న వైయస్ జగన్‌పై చేసిన ఆరోపణలకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. వైయస్ జగన్ కాళ్లు కడిగి ఆ నీళ్లను తమ తలపై చల్లుకోవడమే వారు చేసిన తప్పులకు సరైన పరిహారమని వ్యాఖ్యానించారు. లడ్డూలో కల్తీ జరిగిందంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం మాత్రమే కాకుండా, భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. దేవుడంటే భయం, భక్తి ఉంటే ఇలాంటి దుష్ప్రచారాలకు దిగేవారా అని ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినట్టు మాట్లాడే డ్రామా ఆర్టిస్ట్‌లా పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని రోజా విమర్శించారు. లడ్డూలో కల్తీ జరిగిందంటూ అబద్ధాలు ప్రచారం చేసిన సమయంలో విజయవాడ దుర్గమ్మ ఆలయంలో మెట్లు కడిగిన పవన్, ఇప్పుడు ఆ ప్రచారం అసత్యమని తేలిన తర్వాత భక్తులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ముందుగా కోట్లాది మంది భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరాహి డిక్లరేషన్ పేరుతో తిరుపతిలో నిర్వహించిన సభలో తిరుమల లడ్డూపై చేసిన వ్యాఖ్యలు శ్రీవారి ప్రతిష్టను మంటగలిపినట్టేనని ఆర్కే రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా హిందూ ధర్మాన్ని గౌరవించే వారైతే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
విజయవాడ వరదల సమయంలో సహాయక చర్యల్లో ఘోరంగా విఫలమైన కూటమి ప్రభుత్వం, ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తిరుమల లడ్డూలో పంది కొవ్వు కలిసిందంటూ దుష్ప్రచారం చేసిందని రోజా ఆరోపించారు. ప్రజల కష్టాల నుంచి తప్పించుకునేందుకు దేవుడి ప్రతిష్టతో చెలగాటమాడటం ఘోరమని వ్యాఖ్యానించారు. తప్పుడు ప్రచారం, అబద్ధపు రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజలు తగిన విధంగా శిక్ష తప్పదని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు త్వరలోనే ప్రజా తీర్పు ఎదురవుతుందని ఆర్కే రోజా స్పష్టం చేశారు.

# అమ్మ ప్రేమకు వన్యప్రాణుల వందనం

(మొదటి పేజి (తరువాయి)

జూ పార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాది పాటు దత్తత తీసుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఆ రెండు జిరాఫీల సంపూర్ణ సంరక్షణ, ఆహార వ్యయాలను పూర్తిగా తానే వ్యక్తిగతంగా భరిస్తానని వెల్లడించారు. సాధారణంగా ప్రముఖులు పుట్టినరోజులు వేడుకలతో జరుపుకుంటే, పవన్ కళ్యాణ్ మాత్రం వన్యప్రాణుల సంరక్షణను తన కుటుంబ ఆనందంతో ముడిపెట్టి వినూత్న ఉదాహరణగా నిలిచారు. "ప్రకృతిని, మూగజీవాలను ప్రేమించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్న ఆయన, వన్యప్రాణుల దత్తత కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద వ్యక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జూ పర్యటనలో పవన్ కళ్యాణ్ కేవలం అతిథిలా కాకుండా, నిజమైన జంతు ప్రేమికుడిగా కనిపించారు. జూలో నూతనంగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను ఆయన ప్రారంభించారు. ఏనుగులు, జిరాఫీల వద్దకు వెళ్లి స్వయంగా ఆహారం తినిపించారు. ఈ సందర్భంగా జూ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ అధికారులకు ఆదర్శంగా నిలిచారు. సింహాలు, పులులు, నీటి ఏనుగుల సంరక్షణ విధానాలు, వాటికి అందించే ఆహారం, పేర్ల గురించి క్యూరేటర్‌ను అడిగి ఆసక్తిగా తెలుసుకున్నారు. జూ సందర్శన అనంతరం పవన్ కళ్యాణ్ కంబాలకొండ ఎకో పార్క్‌కు చేరుకుని అక్కడ 'నగర వనం'ను ప్రారంభించారు. అటవీ శాఖ అధికారులతో కలిసి చెక్క వంతెనపై 'కనోపీ వాక్' చేస్తూ ప్రకృతిని ఆస్వాదించారు. మార్గమధ్యంలో ఉన్న ఔషధ మొక్కలు, అటవీ జీవవైవిధ్యంపై అధికారులతో చర్చించారు. అటవీ సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని ఆయన స్పష్టం చేశారు. అమ్మ జన్మదినాన్ని వన్యప్రాణుల సంరక్షణతో ముడిపెట్టి పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
"నిజమైన నాయకుడు ప్రకృతిని ప్రేమిస్తాడు", "పాలిటిక్స్‌కు హ్యూమానిటీని జోడించిన పవన్" అంటూ నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# వార్షికోత్సవ వేడుకలకు
# జెడ్పీ హైస్కూల్ ముస్తాబు

**ఫిబ్రవరిలో అట్టహాసంగా వేడుకలు.. గణితం––సైన్స్ ఎగ్జిబిషన్లు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు..**

**సభావేదిక నిర్మాణపనులు...క్రీడా ప్రాంగణాల మరమ్మత్తులు, పరిశుభ్రత పనులు..**

**పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల భాగస్వామ్యానికి పిలుపు..**

నల్లమాడ (తెలుగోడు), జనవరి 29:



క్రీడా ప్రాంగణ మరమ్మత్తులు చేబట్టిన దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలంలో ఎందరో పేదలు విద్యలో రాణించి అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు చిరునామాగా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిబ్రవరిలో జరగనున్న వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబవుతోంది. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకతను ప్రజల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది, విస్తృత ఏర్పాట్ల చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సోమగుట్ట భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేలా గణితం, సైన్స్ ఎగ్జిబిషన్లు, ఉత్సాహాన్ని నింపే క్రీడా పోటీలు, ప్రేక్షకులను అలరించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల దృష్ట్యా పాఠశాల ప్రాంగణంలో క్రీడా మైదానాల మరమ్మత్తులు, పరిసరాల శుభ్రపరిచే పనులు చేపట్టామన్నారు. విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలన్నీ సమకూరుస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలో గత కొంతకాలంగా వెలతిగా ఉన్న సభా వేదికను నిర్మించే పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పాఠశాల ప్రారంభంలోనే విద్యనభ్యసించిన పూర్వపు విద్యార్థి రషీద్‌ఖాన్ పలువురు పూర్వపు విద్యార్థులతో కలసి సభా వేదిక నిర్మాణానికి ముందుకు రావడం సంతోషకరమన్నారు. పూర్తయితే అదే సభా వేదికపై వార్షికోత్సవ ప్రధాన కార్యక్రమాలు, విద్యార్థుల ప్రదర్శనలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ముఖ్యంగా పాఠశాలలోని పై తరగతి గదులలో విద్యాబోధన చేసి ఇతర తరగతి గదుల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్న ఉపాధ్యాయులకు ఊరట లభించింది. ఆర్డిటి సంస్థ ముందుకు వచ్చి తరగతి గదుల్లోని ఒక విభాగం నుంచి రెండవ విభాగంలోకి పైనుంచి సులువుగా వెళ్ళేందుకు ర్యాంపు ఏర్పాటు చేయడంతో కొంతవరకు ఉపాధ్యాయుల సమస్య తీరినట్లు అయిందని ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆర్డిటి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వార్షికోత్స వాన్ని పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులను కలుపుకొని ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, నల్లమాడ విద్యా చరిత్రలో మరో మైలురాయిగా ఈ వేడుక నిలవనుందని హెచ్ ఎం వరించారు..



సభా వేదిక నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం



ఆర్డీటి సంస్థ వారు ఏర్పాటు చేసిన ర్యాంప్

# టిడిపి ప్రభుత్వంలోనే మత్స్యకారులకు న్యాయం




విజయవాడ (తెలుగోడు), జనవరి 29:

టీడీపీ ప్రభుత్వంలోనే మత్స్యకారులకు న్యాయం జరిగిందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రఅన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను మోసం చేస్తోందని, కూటమి ప్రభుత్వంపై అన్యాయంగా నిందలు మోపుతున్నారని విమర్శించారు. హవాలా ద్వారా నగదు అందజేసినట్లు సమాచారముందని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వార్తలు పెడతామని బెదిరిస్తున్నారని... ఈ మొత్తాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు మనుగడకు అవకాశం లేదని, అందుకే రోజూ సమావేశాలు పెట్టి బురదజల్లాలని చూస్తున్నారని మంత్రి ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌తో పాటు వైసీపీ గత ప్రభుత్వంలో చేసిన స్కామ్‌లు బయటపడుతున్నాయని, వాటిని డైవర్ట్ చేయడానికే కొంతమంది నాయకులు ఇలాంటి మాటలు వాడుతున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు నిజంగా పని చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మత్స్యకారులు ధైర్యానికి, తెలివితేటలకు మారుపేరని అన్నారు మంత్రి సవిత. సముద్రంతో పోరాడుతూ సమాజానికి ఆహారం అందిస్తున్న వారి కృషి అమోఘమని కొనియాడారు. మత్స్యకారుల కుటుంబాలు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నాయని తెలిపారు. ఎన్టీఆర్ కాలం నుంచి బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టీడీపీ అని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు గతంలో ప్రవేశపెట్టిన ఆదరణ–1, ఆదరణ–2 పథకాలు బీసీల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడ్డాయని చెప్పారు. ఇప్పుడు ఆదరణ–3 పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం వల్ల బీసీ కులాలు ఎంతో నష్టపోయాయని అన్నారు. మత్స్యకారులకు ఇచ్చే భృతి రూ.10,000 ఉండగా.. దాన్ని సీఎం చంద్రబాబు 20,000కు పెంచారన్నారు. 2014–19 మధ్య 10 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. మత్స్యకారులంతా టీడీపీ కుటుంబ సభ్యులేనని, రాబోయే ఎన్నికల్లో అందరూ మద్దతు ఇవ్వాలని మంత్రి సవిత పేర్కొన్నారు.

# అధిక పన్నులతో రైతన్నలకు నష్టం

(మొదటి పేజి (తరువాయి)

కార్యాలయంలో గురువారం వైసిపి అధినేత వైఎస్ జగన్‌కు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన పొగాకు రైతులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. కేంద్రం విధించిన జిఎస్‌టితో పొగాకు డిమాండ్ తగ్గి, ధరలు పడిపోతాయని, కొనుగోళ్లు తగ్గి, తమ జీవనోపాధి దెబ్బ తింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అనేక జిల్లాల్లో ఇప్పటికే పొగాకు రైతులు నిరసనలు చేపడుతూ పన్నుల తగ్గింపు కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారని జగన్‌కు వివరించారు. దీనిపై జగన్ మాట్లాడుతూ.. పొగాకు రైతులు ఎదుర్కొనే ఆర్థిక సంక్షోభాన్ని, దుస్థితిని కేంద్రం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో వైసిపి ఎంపిలు ఈ అంశాన్ని లేవనెత్తుతారని తెలిపారు. జగన్‌ను కలిసిన వారిలో చింతలపూడి వైసిపి ఇన్‌ఛార్జి కంభం విజయరాజు, పార్లమెంటు ఇన్‌ఛార్జి జెట్టి గుర్నాథరావు, వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షులు సత్రం వెంకట్రావు, నాయకులు సతీష్, సత్యనారాయణ, వీర్రాజు తదితరులు ఉన్నారు.

# నేతన్న జీవితాల్లో వెలుగు

(మొదటి పేజి (తరువాయి)

ఛార్జీలను కూడా పెంచినట్లు వెల్లడించారు. నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కో–ఆప్టెక్స్, టాటా తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. విశాఖలో 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో యూనిటీ మాల్, మంగళగిరిలో మెగా టెక్స్‌టైల్ పార్కు, ధర్మవరంలో మెగా క్లస్టర్‌తో పాటు పిఠాపురం, ఎమ్మిగనూరు, రాయదుర్గం, మైలవరం, పామిడిలలో టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.10.44 కోట్లతో 10 మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ చర్యల ఫలితంగా జాతీయ స్థాయిలో ప్రకటించిన అవార్డుల్లో రాష్ట్రానికి వచ్చిన తొమ్మిది అవార్డుల్లో నాలుగు చేనేత ఉత్పత్తులకే దక్కాయని, చేనేత అభివృద్ధికి గాను రాష్ట్రానికి జాతీయ స్థాయిలో బంగారు పతకం కూడా లభించిందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు కేవలం సబ్సిడీలు కాదు... గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. అన్న ఎన్టీఆర్ కాలంలో మొదలైన చేనేతలకు అండగా నిలిచే పరంపరను నేడు సీఎం చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని చెప్పారు. ఉచిత విద్యుత్ పథకం నేతన్నల జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# జంతు కొవ్వు లేదన్న సిట్

(మొదటి పేజి (తరువాయి)

మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పిన చంద్రబాబు.. సిట్ జంతువుల కొవ్వు లేదని చెబితే ఇప్పుడు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. లడ్డూలో జంతువుల కొవ్వు లేదని సిట్ తేల్చిందని, అయినా అప్రజాస్వామికంగా జంతువుల కొవ్వు కలిసిందని ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిపై న్యాయపరంగా పోరాడుతామని వైసిసి లీగల్‌సెల్ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి తెలిపారు. అసలు విషయం బయటకు రావడంతో ఇప్పుడు కల్తీ నెయ్యి అని మాటమార్చారని విమర్శించారు. ఫ్లెక్సీలు వేసిన వారి సిసి ఫుటేజీతో సహా కోర్టుకు సమర్పిస్తామని పేర్కొన్నారు.

# ఖర్గే రాహుల్‌తో థరూర్ భేటీ

న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 29:

కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.



రైతు డైరీ రైతు లోకల పత్రికలు విడుదల చేస్తున్న రైతు సంఘం నాయకులు సిపిఐ నాయకులు వెంకట్రాముడు యాదవ్

# రైతు సంఘం డైరీ, రైతు లోకాల పత్రికలు ఆవిష్కరణ

**యాడికి (తెలుగోడు), జనవరి 29 :**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తూనే ,మరోవైపున రైతాంగానికి సంబంధించిన వ్యవసాయంలో వచ్చే మార్పులు నివారణ రైతులకు ఉపయోగపడే అనేకమైన కథనాలతో ప్రతి సంవత్సరం విడుదల చేస్తున్న రైతు డైరీ రైతు లోకాల పత్రికలను గురువారం ఆవిష్కరించారు. యాడికి మండలంలోని వేములపాడు గ్రామం వీకే వారి వ్యవసాయ క్షేత్రంలో సిపిఐ సీనియర్ నాయకులు వీకే ప్రదీప్ రెడ్డి , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, ఓబిరెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య తూట్రాళ్లపల్లె మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ నాయుడు, రైతు సంఘం సిపిఐ నాయకులు రైతులతో కలసి డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం అనేక కష్టాలను ఓర్చి పంటలు పండిస్తుంటే పంట చేతికి వచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేక మార్కెట్ సౌకర్యం అందుబాటులో లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దళారులు కుమ్మక్కై పంటలు ధరలను అమాంతం తగ్గించి, రైతులను తీవ్రంగా నష్టపరుస్తూన్నారని కరువు ప్రకృతి వైపరీత్యాలను జయించి పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతుంటే ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యాడికి కాలువకు కమ్యూనిస్టు పోరాటయోధుడు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని , రాయల చెరువు చెరువును పూర్తిస్థాయిలో నింపి ,యాడికి కాలువను పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి పిల్ల కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేయాలన్నారు. ఎమ్మెల్యే చొరవతో ముళ్ళ పొదలతో ఉన్న యాడికి కాలువను శుభ్రం చేయించడం రాయలచెరువు వరకు నీటిని తీసుకురావడం ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి కు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సిపిఐ నాయకులు రామ సుబ్బారెడ్డి, రంగారెడ్డి, పెద్ద కుళాయి రెడ్డి, సాంబశివుడు ఆదినారాయణ రెడ్డి హనుమంత రాయుడు మారుతి ప్రసాద్ హాజీవలి ప్రబోధ రెడ్డి, రసూల్, పెద్ద పుల్లారెడ్డి వెంకటరమణ మల్లికార్జున ఇబ్రహీం రైతులు పాల్గొన్నారు.



తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

# ప్రతినెల ఎస్సీ ఎస్టీ కాలనీల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించండి

*తహసిల్దార్‌కు ఎమ్మార్పీఎస్‌ల వినతి*

**యాడికి (తెలుగోడు), జనవరి 29 :**

ప్రతినెల ఎస్సీ ఎస్టీ కాలనీల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు తహసిల్దార్ ప్రతాపరెడ్డికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు, నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ మేరకు ప్రతినెల 25 నుంచి 30 తేదీ లోపు మండలంలోని ఎస్సీ , ఎస్టీ కాలనీలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలనీ , ప్రభుత్వ రంగాల్లో ఉండే మండల స్థాయి అధికారులు , విద్యాధికారులు, వైద్య అధికారులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఎస్సీ ఎస్టీ కాలనీ లోని ప్రజలకు భరోసా ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు . పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరిలో చట్టం మీద అవగాహన పెరిగి ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించే వెసులుబాటు ఉంటుందని , వారి హక్కులు ప్రతి ఒక్కటి వినియోగించేలా తగు చర్యలు తీసుకుంటారని వారన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి ఈ అవగాహన సదస్సులో పాల్గొని పల్లెనిద్ర చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు . వివిధ సమస్యల పరిష్కారం కొరకు ఆయా కార్యాలయ అధికారి కృషి చేయాల్సిన అవసరం గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు నల్లప్ప శ్రీనివాసులు సాగర్ మనోజ్ డేవిడ్ చంద్రశేఖర్ చిన్నయేసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

**పామిడి (తెలుగోడు), జనవరి 29 :**

పట్టణంలోని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం నందు విష్ణుసాహస్రనామ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భీష్మ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. వేకువజామున స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు అభిషేక అర్చనలు పూజలు చేపట్టారు. భక్తులు విష్ణుసహస్రనామ పారాయణం పఠించారు. శ్రీదేవి, భూదేవి, స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఆలయ ప్రాకారోత్సవం చేశారు. మహామంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మాఘమాసంలో శుక్ల పక్ష ఏకాదశి రోజున జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగ భీష్మ ఏకాదశి అని తెలిపారు. కురుక్షేత్ర యుద్ధం తరువాత అంపశయ్యపై ఉన్నటువంటి భీష్ముడు ధర్మరాజుకు విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని బోధించిన రోజుగా ప్రసిద్ధి అంటూ ఈరోజు విష్ణు పూజ, ఉపవాసం, విష్ణుసహస్రనామ పారాయణం చేయటం ద్వార మోక్షం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. విష్ణుసహస్రనామ పారాయణ స్తోత్రం విష్ణువు యొక్క అనంతమైన శక్తిని కరుణను తెలియజేస్తుందని దేవాలయ అర్చకులు విశ్వనాథశర్మ వివరించారు.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మీనారాయణస్వామి.



స్వాముల వారి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# అనంత అరటి రైతుకు మహర్దశ..

## ప్రస్తుతం టన్ను అరటి ధర రూ.24 వేలు.. రూ.30 వేలకు చేరే అవకాశం..

**షాషావలి.సి**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 29 :**

అనంతపురం జిల్లా అరటి రైతుల జీవితాల్లో ఎన్నడూ లేని ఆనందం వెల్లివిరుస్తోంది. అరటి రైతుకు మహర్దశ వచ్చింది. నెల రోజుల క్రితం వరకు టన్నుకు కనీసం రూ. 1,000 కూడా పలకని అరటి ధరలు, ఇప్పుడు అమాంతం పెరిగి టన్ను రూ. 24,000కు చేరాయి. రానున్న రోజుల్లో ఈ ధర రూ. 30,000 వరకు చేరే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. గత నెలలో అరటికి గిట్టుబాటు ధర దక్కక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గెలలను కోయలేక చెట్లపైనే వదిలేశారు. కాయలు మాగుతుండటంతో ఆందోళన చెందారు. లక్షలు ఖర్చు చేసి పంట పండిస్తే అప్పులు మూటగట్టుకోవాల్సి వస్తోందని అరటి రైతులు వాపోయారు. బయట ప్రాంతాలకు అరటి ఎగుమతి లేక టన్ను రూ. 1000 కూడా పలక పోవడంతో రైతులు గెలలు కోయకుండా తోటలలో వదిలి వేసిన సంఘటనలు జిల్లా వ్యాప్తంగా చోటు చేసుకున్న విషయం విదితమే. కరోనా సమయంలో అరటి ఎగుమతులు లేకపోవడంతో సంక్షోభంలో పడిపోయింది. రైతులు అరటి పంటను తోటలోనే వదిలివేయగా, అరటి గెలలను కోసి ఉచితంగా ప్రజలకు అందజేశారు అదే పరిస్థితి గత నెలలో సంభవించిందని అరటి రైతులు తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో మారిన పరిస్థితి. అరటి ధరలు పతనమవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. అధికారులతో సమీక్షలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఉద్యానశాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు రైతుల వద్దకు వెళ్లి ధరలు పడిపోవడానికి గల కారణాలపై లోతైన విచారణ చేపట్టారు. ముఖ్యంగా



అరటితోటల వద్ద లారీల్లోకి లోడ్ చేస్తున్న దృశ్యం



కోతకు సిద్ధంగా ఉన్న అరటి గెలలు

ఎగుమతి కంపెనీలు రాకపోవడం, మార్కెటింగ్ సౌకర్యాల లోపమే ప్రధాన కారణంగా గుర్తించారు.

***ఎగుమతులకే ప్రాధాన్యం.. కంపెనీలకు అల్టిమేటం..***

ప్రభుత్వం జోక్యంతో ఎగుమతులపై దృష్టి పెట్టింది. అరటిని తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఎగుమతి కంపెనీలకు స్పష్టమైన అల్టిమేటం జారీ చేసింది. దాంతో పరిస్థితి క్రమంగా మారింది. మొదట అరటి టన్నుకు రూ. 6,000, 7,000గా ఉన్న ధరలు, ఆపై రూ. 12,000 దాటుతూ, ఇప్పుడు మొదటి కోత టన్ను రూ. 24,000, రెండవ కోత రూ. 18,000 వరకు ఎగబాకాయి.

***అనంతకు క్యూ కట్టిన 30 ఎగుమతి కంపెనీలు..***

ప్రస్తుతం పుట్లూరు, ఎల్లనూరు, తాడిపత్రి మండలాల్లో 30కి పైగా అరటి ఎగుమతి కంపెనీలు మకాం వేశాయి. రైతుల వద్ద నుంచే నేరుగా అరటిని కొనుగోలు చేస్తున్నాయి. ప్రధానంగా దుబాయ్, సౌదీ అరేబియా దేశాలకు రాయలసీమ అరటిని ఎగుమతి చేస్తున్నారు. అక్కడ రాయలసీమ అరటికి భారీ డిమాండ్ ఉండటంతో ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

***ప్రత్యేక ఏసీ కంటైనర్ రైళ్లు..***

అరటి ఎగుమతికి మౌలిక వసతులు కల్పించి, తాడపత్రి నుంచి అరటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేసేందుకు ప్రత్యేక ఏసీ కంటైనర్ రైళ్లను ఏర్పాటు చేశారు. దీంతో రవాణా సమస్యలు తొలగిపోయి, రైతులకు మరింత లాభం చేకూరుతోంది.

***దశలవారీగా కోత అందరికీ లాభమే..***

అరటి పంట ఒకేసారి కోతకు రాకుండా దశలవారీగా ఉండటంతో, ఇప్పటివరకు అమ్ముకోని రైతులకు మంచి ధర వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గతంలో నష్టపోయిన రైతులు కూడా ఇప్పుడు లాభాల బాట పట్టే పరిస్థితి ఏర్పడింది.

***జిల్లాలో విస్తారంగా అరటి సాగు..***

అనంతపురం జిల్లాలో 39,000 ఎకరాల్లో అరటి సాగు గత ఏడాదితో పోలిస్తే 30 శాతం అధిక దిగుబడి పెరిగింది. ఈ నేపథ్యంలో రైతులకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

***రైతులకు ట్రైనింగ్ క్లాసులు ఫ్రూట్ కేర్‌పై దృష్టి..***

ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఫ్రూట్ కేర్, ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యత పెంపుపై ప్రత్యేక శిక్షణ శిబిరాలు, ట్రైనింగ్ క్లాసులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

***రైతుల్లో హర్షం ప్రభుత్వంపై విశ్వాసం..***


గత నెల వరకు తీవ్ర నిరాశలో ఉన్న అరటి రైతులు, ఇప్పుడు ధరలు పెరగడంతో ప్రభుత్వంపై నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ, అధికారుల సమన్వయం వల్లే ఈ మార్పు సాధ్యమైందని రైతులు అంటున్నారు. మొత్తంగా చెప్పాలంటే అనంతపురం జిల్లాలో ప్రస్తుతం అరటి పంటకు సిరులు వరిస్తున్నాయి. ధరల పెరుగుదలతో రైతుల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ ఆనందం మరింత పెరిగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

*దర్శనం కోసం పోటెత్తిన భక్తులు..*

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 29 :**

శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవస్థానంలో గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవస్థానంలో విశేష పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు మురళి అయ్యంగార్ అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ చింతల వెంకటరమణస్వామి, శ్రీ ఆనందవల్లి అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధరకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం వందలాది విద్యార్థులతో కలిసి విష్ణు సహస్ర పారాయణం గావించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.





విష్ణు సహస్ర పారాయణం చేస్తున్న విద్యార్థులు

***శ్రీ చింతల వెంకటరమణ స్వామి పాదాలను తాకనున్న సూర్యకిరణాలు...***

తాడిపత్రిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ చింతల వెంకటరమణస్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని ఈనెల 29, 30, 31 వరకు అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. రాజగోపురం నుంచి ఏకశిల రాతి రథం లోపలి నుంచి అంతరాలయం నుంచి దాదాపు 30 మీటర్లు దూరం పయనించిన సూర్యకిరణాలు నేరుగా గర్భాలయంలోని చింతల రాయుడు స్వామివారి పాదాలను తాకనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఖగోళ వింతను తిలకించేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారని, అందుకు ఏర్పాట్లు చేసిననట్లు అర్చకులు తెలిపారు.

# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

## సిఐటియు మండల నూతన కమిటీ ఎంపిక

**యాడికి (తెలుగోడు), జనవరి 29 :**

ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. గురువారం యాడికి మండలంలో కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఆవరణంలో సిఐటియు సభ్యులతో సమావేశం నిర్వహించారు. నూతన సిఐటియు మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉమా గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్న లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



సిఐటియు సమావేశంలో పాల్గొన్న నాయకులు సభ్యులు

అనంతరం సిఐటియు యాడికి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా లక్ష్మీదేవి, కార్యదర్శిగా మహాలక్ష్మి, గౌరవ అధ్యక్షులుగా మాయకుంట్ల మోహన్, ట్రెజరర్‌గా రాజ్యలక్ష్మిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా 20 మంది కమిటీ సభ్యులను కూడా ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీ ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను యాడికి మండలంలో ఘనంగా జయప్రదం చేయడానికి కృషి చేయాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు. బషీర్ అహ్మద్ , పెద్దన్న, శ్రీనివాసులు, యాడికి మండలం సిఐటియులో నూతనంగా బండారు రాఘవ, శివన్న, నబి రసూల్ చేరారు.





సిఐటియులో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు



యాడికిలో గ్రామోత్సవం నిర్వహిస్తున్న శివ మాలాదారులు

# శివదీక్ష మాలాదారుల గ్రామోత్సవం

**యాడికి (తెలుగోడు), జనవరి 29 :**

యాడికి పాత శివాలయంలో శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం లో గురువారం శివదీక్ష మాలాదారుల స్వాముల గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మాఘ మాసం సందర్భంగా శివాలయంలో గురువారం శివునికి పంచామృతాభిషేకాలు, విశేష స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శివదీక్ష సాములు శివ పార్వతుల చిత్రపటం ప్రత్యేక వాహనంలో అందంగా అలంకరించి పాత శివాలయం వద్ద నుండి మైన్ రోడ్. పాత పోలీస్ స్టేషన్ సర్కిల్. లాలాల వీధి. వైశ్య వీధి. పెద్దమ్మ దేవాలయం విదుగా పాత శివాలయం వరకు ఈ గ్రామోత్సవం నిర్వహించారు. శివదీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

# ప్రజాదర్బార్‌కు భారీ ఏర్పాట్లు

**కనేకల్ (తెలుగోడు), జనవరి 29 :**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంను మండల తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి, మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి, ఉప్పర సగర సంఘం డైరెక్టర్ ఆనంద్ రాజ్ మాజీ టిడిపి కన్వీనర్ సుదర్శన్ ఎస్ఐ నాగ మధు, వెంకటేష్ చౌదరి తదితరులు పరిశీలించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పాల్గొనున్నారని కాబట్టి మండలంలో నెలకొని ఉన్న వివిధ రకాల సమస్యలను అర్జీ రూపంలో ప్రజలు ప్రజావేదిక దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవడానికి మంచి శుభ మార్గం అన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించేందుకు తగిన ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి విశేష పూజలు

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 29 :**

పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలిసి, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రంలో గురువారం మాఘమాసం సందర్భంగా విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామికి అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ఆలయ అర్చకులు విశేష పండ్లరసాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించి మహా మంగళహారతులు ఇచ్చారు. అనంతరం వివిధ పూలమాలలతో, పట్టు వస్త్రాలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు.



పట్టు వస్త్రాల అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

# సజ్జలను కలిసిన చంద్రశేఖర్ రెడ్డి

కనేకల్ (తెలుగోడు) జనవరి 29:

తాడేపల్లి గూడెంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డిని మండల వైఎస్ఆర్సిపి నాయకుడు కలియకుర్తి సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజల రామకృష్ణారెడ్డి మండలంలోని పార్టీ వివరాలు గురించి కాసేపు సంభాషించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ని భారీ మెజార్టీగా గెలిపించాలని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారని ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.



సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మండల వైసీపీ నాయకుడు ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి



జూదరులను అరెస్టు చేసిన పోలీసులు

## జూదరుల అరెస్టు

### లక్ష నగదు స్వాధీనం..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 29 :** అమరాపుంం మండలం వి. అగ్రహారం గ్రామ శివారులలో వాల్మీకి క్రిష్ణమూర్తి బీడు పొలం వద్ద మంగపత్త అడుతున్న వారికి అరెస్టు చేసినట్లు ఎస్సై వలి బాష తెలిపారు. ఖచ్చితంగా అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం ఎస్సై వలి బాష సిబ్బందితో కలిసి జూద స్థావరాలపై దాడులు చేశారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఆరుగురు జూదరులను అరెస్టు చేశారు. వారి నుండి రూ. 1,01,820 నగదు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.



మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జడ్పిటిసి అనంతరాజు

## వైకాపా నాయకుడి మృతికి సంతాపం

### జడ్పీటీసీ అనంతరాజు .

**రొళ్ల (తెలుగోడు), జనవరి 29 :** మెళవాయి పంచాయతీ సర్పంచ్ రంగనాథ్ తండ్రి పూలరంగప్ప గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న రొళ్ల జడ్పీటీసీ అనంతరాజు, గుడిబండ జడ్పీటీసీ భూతరాజు, వైయస్సార్సీపీ నాయకులు జిల్లడకుంట మంజునాథ్, జయరాజు, రాజశేఖర్, గుండుమల నాగేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. వారి కుటుంబానికి ప్రగాఢసానిభూతి తెలియచేసి వైయస్సార్సీపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు.

# రెవెన్యూ సేవల్లో జాప్యం వద్దు

### రైతన్నలకు అండగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ .

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 29 :** ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందాలంటే క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ చాలా అవసరమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన బత్తలపల్లి మండలంలో పర్యటిస్తూ రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాకుండా రైతన్నలు పొలాల్లో సాగుచేసిన పంటలను పరిశీలించారు. ముందుగా బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, ప్రభుత్వ నిర్దేశించిన గడువుల్లోనే పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు తగ్గించి రెవెన్యూ శాఖపై ప్రజల విశ్వాసం పెంచాలని సూచించారు. ఈ



అప్రా చెరువు గ్రామంలో వేరుసెనగ పంటను పరిశీలించి, రైతన్నలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

సందర్భంగా తహశీల్దార్ డి. స్వర్ణలతతో పాటు కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అప్రా చెరువు గ్రామంలో రైతన్నలు సాగుచేసిన వివిధ రకాల వేరుశనగ పంటలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతన్నలు వీరనారప్ప, రామకృష్ణ, నారాయణ సాగుచేసిన కె-6, టిసిజిఎస్ -1694, గిరినార్-4, కె-18-12 రకాల వేరుశనగ పంటలను పరిశీలిస్తూ, ప్రాంతాలకు అనువైన రకాలను ఎంపిక చేసుకుంటే అధిక దిగుబడులతో పాటు ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. వేరుశనగ సాగులో జిప్సం వినియోగం, స్ప్రింక్లర్ ద్వారా సమర్థవంతమైన నీటితడులు అందించడం వలన నాణ్యమైన దిగుబడులు సాధ్యమవుతాయని రైతన్నలకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సేవలు నేరుగా రైతన్నలకు చేరాలనే ఉద్దేశంతోనే తాను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీకృష్ణయ్య, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ సుబ్బయ్య, ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ లక్ష్మా నాయక్, ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మ నాయక్, బత్తలపల్లి వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి ఆనవాళ్లను కనుమరుగుచేసే యత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 29 :** ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడంతోపాటు ఆయన ఆనవాళ్లను కనుమరుగు చేసేందుకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి చేపట్టిన మహాత్మా గాంధీ సందేశ పాదయాత్ర కొనసాగుతోంది. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం ద్వారా గాంధీ సిద్ధాంతాలనే కాదని, దేశ ప్రజాస్వామ్య విలువలకే భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఇటీవలి కాలంలో మహాత్మా గాంధీపై, ఆయన ఆలోచనా విధానాలపై వ్యతిరేక వ్యాఖ్యలు పెరుగుతున్నాయని, ఇది గాంధీ భావజాల ఉనికికే ప్రమాదకర పరిస్థితిగా మారిందని పాదయాత్రలో పాల్గొన్న నేతలు తెలిపారు. ప్రజలకు, విద్యార్థులకు, మేధావులకు గాంధీ సిద్ధాంతాల ప్రాధాన్యతను వివరించడమే లక్ష్యంగా ఈ సందేశ యాత్ర సాగుతోందని స్పష్టం చేశారు.

నీలకంఠాపురం నుంచి హిందూపురం గాంధీ చౌక్ వరకు మహాత్మా గాంధీ సందేశ పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్ర బుల్లసముద్రం, తడకలపల్లి, కల్లుమర్రి, అగ్రహారం, ధనాపురం, వనంపల్లి, పరిగి, కాలువపల్లి ప్రాంతాల మీదుగా కొనసాగి సేవామందిరంలో బసకు చేరుకుంది. ఈ పాదయాత్రకు శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ



మహాత్మాగాంధీ సందేశ పాదయాత్రలో పాల్గొన్న డీసీసీ చైర్మన్ క.ఎస్. షానవాజ్, నల్లమాడ నాయకులు

అధ్యక్షుడు కె.ఎస్. షానవాజ్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఒడిసి, నల్లమాడ, పుట్టపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పఠాన్ గౌస్ బాషా, సురేష్ కుమార్, చంద్రకాంత్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. గాంధీ సిద్ధాంతాలు నేటి సమాజానికి మరింత అవసరమని వారు పేర్కొన్నారు.



ఈ క్రాప్ బుకింగ్ పై సిబ్బందితో మాట్లాడుతున్న మండల ఏవో అబ్దుల్ హక్

## రబీ ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియ పరిశీలన

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 29 :** నల్లమాడ మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో కొనసాగుతున్న రబీ ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, పాతబత్తలపల్లి, వంకరకుంట, ఎర్రవంకపల్లి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణం నమోదు పూర్తయ్యిందీ, ఇంకా ఎంత విస్తీర్ణం నమోదు చేయాల్సి ఉందనే అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రబీ ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలు సకాలంలో రైతులకు అందేందుకు ఈ-క్రాప్ నమోదు కీలకమని పేర్కొన్న మండల వ్యవసాయ అధికారి, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.

## జగన్ హయాంలో మడకశిర చెరువుకు నీళ్లు ఏ విధంగా వచ్చాయో తెలుసా..

### మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ ..



**రొళ్ల,(తెలుగోడు)జనవరి 29 :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మడకశిర చెరువుకు నీళు ఏ విధంగా వచ్చాయో ఈరలక్కప్పకు తెలుసా అని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, ప్రశ్నించారు. ఆ సమయంలో నువ్వు ప్రత్యక్ష రాజకీయాల్లో లేవు వ్యాపారం చేసుకునే బిజీగా ఉన్నావని తెలిపారు. కర్ణాటక ఎగువ ప్రాంతంలో అత్యధిక వర్షపాతం నమోదైనప్పుడు జయమంగళ నది ద్వారా వరద ప్రవాహం ఎక్కువైతే హంద్రీనీవా కాలువ ద్వారా మణురు హరే సముద్రం చెరువుకు వరద నీళ్లను మళ్ళిస్తే ఆ వరుణదేవుడు కరుణించిన వర్షపు నీటితో మడకశిర చెరువు నింపారన్నారు. ఆ సమయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుండుమల తిప్పే స్వామి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మొదటిసారిగా మడకశిర చెరువు నిండడం వల్ల మడకశిర పట్టణంలోని అన్ని దేవాలయాల నుంచి దేవతలను మడకశిర చెరువుకు తీసుకునే వెళ్లి జలహారతి తెప్పోత్సవం కార్యక్రమం మడకశిర పట్టణ ప్రజల సమక్షంలో నిర్వహించారన్నారు. అలాంటి శుభ కార్యక్రమం నిర్వహించాలని ప్రజలందరూ నిర్ణయిస్తే అప్పుడు వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నా తిప్పేస్వామి అడ్డుకోవడం జరిగిందని అతని ఆటంకాలను ఛేజించి తేప్పోస్తవ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఆ సమయంలో నువ్వు ఎక్కడ ఉన్నావు ఈరలక్కప్ప నీకు స్క్రిప్ట్ రాసి ఇచ్చిన వారు ఈ విషయం చెప్పలేదన్నారు. త్వరలో ఇంచార్జ్ పదవి పోతుందని అనవసరమైన విషయాలకు నిన్ను వైసీపీ పార్టీ నాయకులు పేపర్ మాదిరిగా వాడుకుంటున్నారు . జగన్మోహన్ రెడ్డి మడకశిర చెరువుకు నీళ్లు నింపలేక గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నేరుగా కడప, పుంగనూరుకు మడకశిర ప్రాంతానికి పెనుగొండ హిందూపురం ప్రాంతానికి వచ్చే నీళ్లను తీసుకొల్లారన్నారు. మడకశిర ప్రాంతానికి చుక్క నీటిని కూడా జగన్మోహన్ రెడ్డి వదలేదన్నారు.

## ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

### మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప.. జడ్పీటీసీ అనంతరాజు ..

**రోళ్ల,(తెలుగోడు)జనవరి 29 :** మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టాపించారు. ఈ ప్రస్థాపన కార్యక్రమంలో సమన్వయకర్త ఈరలక్కప్ప,జడ్పిటిసి అనంతరాజు, నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ నాగేంద్ర, దొర వంశీయులు రంగప్పరాజు, సర్పంచ్ చిన్నరంగప్ప,ఎంపిటిసి జగదీష్, ఎస్సీ సెల్ కార్యదర్శి జె తిప్పే స్వామి,వైస్ సర్పంచ్ రవికుమార్, నాయకులు ఎరగుంటేశ్వర, శ్రీనివాస్, ముద్దారెడ్డి,మూర్తి,రొల్ల రత్నగిరి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రత్నగిరి వాల్మీకి కులస్థులు వారిని ఘనంగా సన్మానించారు.



వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఈరలక్కప్ప జడ్పిటిసి అనంతరాజు



అతిథులను సన్మానించిన రత్నగిరి వాల్మీకి కులస్థులు

# ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదు

### టిడిపి నాయకులు..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 29 :** మడకశిర నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదని అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ టిడిపి కన్వీనర్ శివ రుద్రప్ప, నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నవీన్ కుమార్, రఘు, పి. ఆర్ మూర్తి, చెన్నప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ దాదా పీర్ తదితర నాయకులు మాట్లాడుతూ బేగార్లపల్లి గ్రామంలో త్రాగునీటి ఎద్దడి ఉందని కొందరు వైకాపా నాయకుల ప్రోత్బలంతో మహిళలు రోడ్డుపై ధర్నాకు దిగారని ఇది ఏమాత్రం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. మడకశిర ఎమ్మెల్యేగా గెలిచిన తక్షణమే మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు దాదాపు రెండు కోట్ల రూపాయలు వెచ్చించి 216 బోర్లను నియోజకవర్గంలో 18 నెలల్లో త్రాగునీటి ఇతడే నివారణ కోసం వేయించారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయంలో పట్టుమని పది బోర్లు కూడా వేయించలేదని వారు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గంలో ఏ ఒక్క చిన్న పని కోసం వెళ్లిన డబ్బులు పెట్టనిదే పని జరగని పరిస్థితి ఉండేదని నేడు నియోజకవర్గంలో అలాంటి పనికి స్వస్తి పలికి నిరుపేదలకు న్యాయం జరుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. మడకశిరలోఅనేక పరిశ్రమలు వస్తున్నట్లు వారి పేర్కొన్నారు. వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప తమహయంలోనే మడకశిర చెరువుకు హంద్రీనీవా ద్వారా నీరు తెచ్చామని చేరుకోవడం హాస్యస్పందంగా ఉందన్నారు. 2015 లోనే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో హరే సముద్రం, మనూరు, మడకశిర చెరువులకు నీళ్లు నింపినట్లు ఆ సమయంలో నీవు వ్యాపార నిమిత్తం వెళ్లినట్లుందని పేర్కొన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మూడు పదవులు ఇచ్చారని వైకాపా నాయకులు మాట్లాడడం దుర్మార్గంగా ఉందని, వైకాపా నాయకులు పార్టీ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు దీన్ని గమనిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఓ మీడియా ద్వారా అసత్య ప్రచారాలను ప్రచురిస్తున్నట్లు వారు ఆరోపించారు. నియోజకవర్గంలో అన్ని విధాల అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తూ అభివృద్ధి తమ ముందున్న ఏకైక లక్ష్యమని కృషి చేస్తున్న కూటమి దాటికి వైకాపా కొట్టుకొని పోవడం ఖాయంఅన్నారు.





మాట్లాడుతున్న అమరాపురం మండల టిడిపి నాయకులు

ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు తెలియజేయాలని ప్రశ్నించారు .అభివృద్ధిని ప్రోత్సహించాలి కానీ బురద జల్లడం మానుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఇకనైనా వాస్తవాలను గ్రహించాలని, అవాస్తవాలను మాట్లాడడం మానుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు సర్పంచ్ ధనుంజయ, టిఎన్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహాలింగప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలి

### ఓడిసి ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి..

**ఓడిచెరువు (తెలుగోడు), జనవరి 29 :** మండలంలోని తంగేడుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఓడి చెరువు ఎస్ఐ బి. మల్లికార్జున్ రెడ్డి గురువారం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినుల భద్రతకు సంబంధించిన పలు ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ చట్టం, మహిళలపై జరిగే నేరాలు, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలనే అంశాలను సవివరంగా వివరించారు. అలాగే మంచి స్పర్శ – చెడు స్పర్శ గురించి స్పష్టత కల్పిస్తూ, ఎలాంటి పరిస్థితుల్లోనైనా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 నంబర్లను వినియోగించాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపరిచితుల పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన 'శక్తి యాప్' ప్రాధాన్యతను వివరించి, ప్రతి విద్యార్థిని తన మొబైల్‌లో ఈ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు.

చట్టాలపై అవగాహన ఉంటేనే విద్యార్థినులు ఆత్మరక్షణతో పాటు సామాజిక నేరాలను అరికట్టడంలో భాగస్వాములు కావచ్చని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు లోకేష్, శంకర్, మహిళా పోలీస్ జయ శ్రీ, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు దాత కార్పెంటర్ లక్ష్మీనారాయణ సహకారంతో అట్టలు, పెన్నులను ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాతలను, అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన వారిని మల్లెల రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం తిరుపాలు, పీఈటీ రాజేష్, మద్దకవారి పల్లి కిష్టప్ప, గౌనీపల్లి యువసేవకులు మల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ బి. మల్లికార్జున్ రెడ్డి



విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్న ఎస్ఐ బి. మల్లికార్జున్ రెడ్డి

# రాష్ట్ర కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

### ఆసుపత్రి, వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 29 :** రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, అభిమానులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యాశాల లోని రోగుల కు గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో కలసి బ్రేడ్లు, పండ్లు పంపిణి చేసారు. అదేవిదంగా మండల పరిధిలోని వెంకటేశ్వర వృద్ధ ఆశ్రమం లో వృద్ధులకు అన్నదానం పండ్లు పంపిణి చేసారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. లక్ష్మినారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.





రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణను పూలమాలతో సత్కారించిన నాయకులు





కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ.
రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేస్తున్న రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ



ఎస్టీయూ ఉద్యమబాట కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై
# ఎస్టీయూ ఉద్యమబాట

### దశలవారీ పోరాటానికి పిలుపు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 29 :**
ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశించినప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో, వారి ఆందోళనను ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంతో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో చేపట్టనున్న దశలవారీ ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం స్వల్ప విరామ సమయంలో ఎస్టీయూ ఉద్యమబాట కరపత్రాన్ని పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీయూ నిర్ణయించిన ఉద్యమ కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 30వ తేదీన మండల తహసిల్దార్లకు వినతిపత్రాల సమర్పణ, ఫిబ్రవరి 10న అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా కార్యక్రమం, ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని, ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, సరెండర్ లీవ్ బకాయిలు, పీఎఫ్, మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరారు. పదవీ విరమణ అనంతరం పెన్షన్, గ్రాట్యుటీ తదితర ప్రయోజనాలు ఆలస్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఈరన్న, దామోదర్, గుంటప్ప, దరగయ్య, బీరప్ప, రాజేంద్ర, సుధాకర్ణ, రామాంజనేయులు, సునీత, హేమతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు నబీ సాహెబ్, శ్రీధర్, నాగజ్యోతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి

### పులికనుమ ప్రాజెక్టు ద్వారా ఎల్లెల్సీకి సాగునీరు విడుదల ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 29 :**
కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి పని చేస్తుందని మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోదరుడు మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి, హులికన్వి గ్రామాల మధ్య ఉన్న పులికనుమ ప్రాజెక్టు ద్వారా గురురాఘవేంద్ర ప్రాజెక్టు డీఈ రామకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చి ఎల్లెల్సీకి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, మాటలకే పరిమితమయ్యే ప్రభుత్వం కాదని, చేతలతో నిరూపించే ప్రభుత్వమని వారు తెలిపారు. ఎండిపోతున్న పంటలను కాపాడాలనే ఉద్దేశంతో సాగునీటిని విడుదల చేశామన్నారు. పులికనుమ ప్రాజెక్టు నీటి సామర్థ్యం సుమారు 1100 టీఎఫ్ఎంసీలు ఉండగా, పెద్దకడబూరు మండలంలోని ఎనిమిది గ్రామాల్లో సాగులో ఉన్న మొక్కజొన్న, మిరప, వేరుశెనగ తదితర పంటలకు ఈ నీరు ఎంతోగానే ఉపయోగపడనుందని పేర్కొన్నారు. రైతు పొలంలో నీరు చేరితేనే గ్రామంలో సంతోషం కనిపిస్తుందని, చివరి ఆయకట్టు భూములకు కూడా సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పులికనుమ ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల కావడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ నారాయణ, జేఈ సంజీవ్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న, సొసైటీ ఛైర్మన్లు తలారి మీ సేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సొసైటీ ఛైర్మన్లు మీసేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప, అయ్యన్న, వెంకటపతి రాజు, బీసీ సెల్ సాధికార సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, చాకలి నారాయణ, యూనిట్ ఇంచార్జీలు తలారి అంజి, మురళి, జ్ఞానేష్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ బొగ్గుల తిక్కన్న, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, నర్సిరెడ్డి, మల్దకల్, బీపీ ఈరన్న, నరసింహులు, రామలింగ, ఈరన్న, తాయన్న, జనార్ధన్, కేశవ, హనుమంతు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పులికనుమ ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం





పులికనుమ ప్రాజెక్టు గేటు వద్ద జల హారతి చేస్తున్న టీడీపీ నాయకులు







సమావేశంలో రైతులనుద్దేశించి మాట్లాడుతున్న సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి . టీడీపీ నాయకులను పూలమాలలతో సన్మానించిన దృశ్యం

# ప్రమాదంలో గాయపడిన బుజ్జప్పకు రూ.10 వేలు ఆర్థిక సహాయం

### జై భీమ్ ఎమ్మార్పీఎస్ అండ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 29 :**
పెద్దకడబూరు గ్రామానికి చెందిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బుజ్జప్ప మాదిగ గత నెల ప్రమాదవశాత్తు కాలు విరిగి గాయపడిన విషయం తెలుసుకున్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ "అధైర్యపడవద్దు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ తన కార్యకర్తలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మనసుంటే మార్గం ఉంటుందనే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా బాధలో ఉన్న కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. బుజ్జప్ప త్వరగా కోలుకుని మళ్లీ జై భీమ్ ఎమ్మార్పీఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ధైర్యం నింపారు. సేవా భావంతో ముందుకు వచ్చే వారు మరింత సహాయం అందించాలని కూడా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు మండల అధ్యక్షులు మంచోది ఆదాము మాదిగ, మండల ఇన్‌చార్జి మంచోది రవికుమార్, మండల నాయకుడు మద్రి ఆదాము, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జిబాబు మాదిగ, నందవరం మండల ఇన్‌చార్జి చింపిరి చిన్నపోతప్ప మాదిగ, నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు మాదిగ, నాయకులు శవాల భాస్కర్, గంధాలం తాయన్న, పెద్దకడబూరు మండల యువత బాబు, ప్రభాకర్ చరణ్, పెద్దలు సీమోను, అలాగే బుజ్జప్ప తల్లి, భార్య తదితరులు పాల్గొన్నారు.



గాయపడిన బుజ్జప్పకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక

# శ్రీసద్గురు ఆరూఢజ్యోతి శాంతిఆశ్రమం 10వ వార్షికోత్సవం

### శ్రీసద్గురు మధబినవ శివపుత్ర స్వామి 71వ జయంతి వేడుకలు..

**కోసిగి (తెలుగోడు), జనవరి 29 :**
కోసిగిలో వెలసిన శ్రీ సద్గురు ఆరూఢజ్యోతి శాంతి ఆశ్రమం 10వ వార్షికోత్సవం, సద్గురు మాధభినవ శివపుత్ర స్వామి 71 వ జయంతి వేడుకలు ఈనెల 30 తేదీనుండి ఫిబ్రవరి 1 వరకు మూడు రోజులు పాటు ఆరూఢజ్యోతి శాంతి ఆశ్రమం ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు కర్ణాటక రాష్ట్రం హుబ్బల్లి, బీజాపురం, మఠం పీఠాధిపతులు పరమ పూజ్యా అభినవ సిద్దారూఢ మహాస్వామి, హోల్వి మఠం చరణగిరి సంస్థాన పీఠాధిపతి మహంతే ష్ స్వామి, ఊరకకొండ, గవి మఠం సంస్థాన కరి బసవ రాజేంద్ర స్వామి, వివిధ పీఠధిపతులు హాజరవుతున్నట్లు తెలిపారు.

మూడు రోజులపాటు సిద్దారూఢ మహా స్వాముల వారికి నిత్యం అభిషేకం సహస్ర బిల్వార్చన మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం రోజు రాత్రి హుబల్లి పీఠధిపతి అభినవ సిద్దారుడ స్వాములు వారికి తులాభార కార్యక్రమం నిర్వహిస్తారు.

మనిషి జ్ఞాన సంపద కోసం మహనీయులు యోగి ఉపన్యాసములు, ఖర్చుతో పుణ్యక్షేత్రాలు తిరిగిన, నేత్రానందం దొరుకుతుంది కానీ, జ్ఞానోపదయం దొరకదు, తను మన ధన రూపేనా సేవ చేసి గురువుల కృప పొందాలని,కావున మూడు రోజులు పాటు జరిగే ఉపన్యాస కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని వారు కోరారు. మూడు రోజులపాటు జరిగే వార్షికోత్సవంలో విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు.

భారతీయ హిందూ గురువు సిద్దారుడ స్వామి , త్రిమూర్తులలో ఒకరైన శివుని అవతారమే సిద్దారుడ స్వామి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు, హుమాకాంత్ కుమార్, నరసింహులు, పూజారి అయ్యన్న గౌడ్, మూర్తి గౌడ్,కిష్టప్ప, తిరుమల, వీరారెడ్డి, తిమ్మప్ప,వెంకటరెడ్డి, శంకర్, లక్ష్మి నారాయణ, మాధవ రెడ్డి,గోవిందు, పాల్గొన్నారు.



కోసిగిలో వెలసిన శ్రీ సిద్దరూఢ స్వామి



కోసిగిలో వెలసిన సిద్దరూఢ స్వామి మఠం

# కల్తీ నెయ్యితో వైసీపీ నేతల జేబుల్లోకి కోట్లాది రూపాయలు

### టీడీపీ నేతల ధ్వజం ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 29 :**
వైసీపీ పాలనలో తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి ఉపయోగించి కోట్లాది రూపాయలను వైసీపీ నేతలు తమ జేబుల్లో నింపుకున్నారని మంత్రాలయం సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో టీడీపీ నాయకుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో, వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించడాన్ని నిరసిస్తూ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని పసుపు నీటితో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా లడ్డూ ప్రసాదాల్లో పామాయిల్, రసాయనాలు కలిపిన ద్రవాలు, జంతువుల కొవ్వు వినియోగించినట్లు కల్తీ నెయ్యి కేసులో సిట్ స్పష్టం చేసిందని తెలిపారు. దాదాపు 20 కోట్ల లడ్డూలు ఈ కల్తీ నెయ్యితో తయారయ్యాయని ఆరోపించారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ పెద్దలు సుమారు రూ.251 కోట్లను అక్రమంగా ఆర్జించారని వారు ఆరోపించారు. కల్తీ నెయ్యి చేయలేదని, స్వామివారికి ద్రోహం చేయలేదని వైసీపీ నేతలు ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలను వైసీపీ నేతలు మంటగలిపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న, మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, సొసైటీ ఛైర్మన్లు మీ సేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప, బీసీ సెల్ సాధికార సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, నాయకులు వీరేష్ గౌడ్, నరసింహులు, బీపీ ఈరన్న, కేశవ, హనుమంతు, రామాంజనేయులు, మల్దకల్ బాపులదొడ్డి గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రాలయం సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి



లడ్డూలో కల్తీ నెయ్యికి నిరసనగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని పసుపు నీళ్లతో శుభ్రం చేస్తున్న టీడీపీ నాయకులు





శ్రీ ఆంజనేయ స్వామి గుడిని శుభ్రం చేయడానికి బిందెలతో పసుపు నీళ్ల తెస్తున్న దృశ్యం
వైసీపీ కల్తీ నెయ్యికి నిరసనగా శ్రీ ఆంజనేయ స్వామికి పసుపు నీళ్లతో పూజలు చేస్తున్న టీడీపీ నేతలు

# మహిళల భద్రత, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన

### డీఎస్పీ భార్గవి.. సీఐ బిఏ మంజునాథ్ ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 29 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహిళల భద్రత, సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, కోసిగి సీఐ బిఏ మంజునాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మహిళలు, బాలికల భద్రత, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అంశాలపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు లేదా బాలికలు ఏవైనా సమస్యలు, వేధింపులు, అన్యాయాలు ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. డయల్ 112, మహిళా హెల్ప్‌లైన్‌లు తదితర అత్యవసర సేవలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామ పరిసరాల్లో మహిళలపై అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కోసిగి సీఐ బిఏ మంజునాథ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైళ్లు ఓపెన్ చేయడం వల్ల బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు మాయమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఓటీపీలు, ఏటీఎం పిన్లు, బ్యాంక్ ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయకూడదన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. అలాగే రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు అధికమవుతాయని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. ఎస్ఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, తెలియని కదలికలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తే గ్రామాల్లో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు చురుకుగా పాల్గొని తమ సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



చిన్నారులతో మాట్లాడుతున్న డీఎస్పీ భార్గవి



మహిళల భద్రతపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ భార్గవి.



సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ మంజునాథ్



పూజలు చేస్తున్న భక్తులు

## భక్తి శ్రద్ధలతో భీష్మ ఏకాదశి పూజలు

**ఎల్ఎన్ పేట (తెలుగోడు), జనవరి 29 :**
భక్తి శ్రద్ధలతో భీష్మ ఏకాదశి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు.లక్ష్మీనర్సుపేట గ్రామంలోని జగన్నాథ స్వామి ఆలయం లో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు లక్ష్మీనారాయణ పత్రి,వినోద్ కుమార్ పత్రి సాంప్రదాయ పద్ధతిలో స్వామి వారికి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామివారికి హారతి కార్యక్రమం నిర్వహించారు.అత్యధిక సంఖ్యలో మహిళలు తో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భజన భక్త బృందం సభ్యులు ఏకాహామహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.




ఏపీపీ తేజేశ్వరరావుకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

## ఏపీపీ తేజేశ్వరరావుకు అభినందనలు

**ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ..**

**ఎల్ఎన్ పేట (తెలుగోడు), జనవరి 29 :**
రెండో అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా లక్ష్మీ నర్సు పేట మండలం రావిచెంద్రి గ్రామానికి చెందిన శివ్వాల.తేజేశ్వరరావు నియమిస్తూ రాష్ట్ర న్యాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది.దీంతో గురువారం పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ను పాతపట్నం క్యాంపు కార్యాలయంలో తేజేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తేజేశ్వరావు కు స్వీట్ అందజేసి అభినందనలు తెలిపారు.అంకిత భావంతో పనిచేసి బాధితులకు న్యాయ సేవలు అందజేయాలని కోరారు. జిల్లా న్యాయస్థానం లో న్యాయవాది గా 28 ఏళ్లు గా పనిచేస్తున్నారు.మూడెళ్లు కాలానికి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా న్యాయ సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో యంబరాం సర్పంచ్ వెలమల గోవిందరావు, తంగి. అప్పన్న, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు చేపట్టిన హిరమండలం ఎస్ఐ హేమంత్ కళ్యాణ్

## హిరమండలం ఎస్ఐగా హేమంత్ కళ్యాణ్

**హిరమండలం (తెలుగోడు), జనవరి 29 :**
హిరమండలం పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా వి.హేమంత్ కళ్యాణ్ నియమితులయ్యారు.ఈ మేరకు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఈయన నరసన్నపేట పోలీస్ స్టేషన్ ట్రైయినీ ఎస్ఐ గా పనిచేసి ఇక్కడకు బదిలీ పై వచ్చారు.గతం లో ఇక్కడ ఇన్చార్జి ఎస్ఐ గా పనిచేసిన వేంకటేష్ కొత్తూరు బదిలీయ్యారు.దీంతో కొన్ని నెలలుగా ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉంది.

## మూడు టిప్పర్లు, లారీ పట్టివేత

**యాడికి (తెలుగోడు), జనవరి 29 :**
యాడికి మండలం మీదుగా అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక టిప్పర్ తో పాటు మరో రెండు టోడోమెట్ రాయి. బరో పెద్ద లారీలో టోడోమెట్ తీసుకొని వెళుతుండగా విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసి అక్రమముగా తరలిస్తున్న మూడు టిప్పర్లతోపాటు ఓ పెద్ద లారీ పట్టుకొని యాడికి పోలీస్ స్టేషనుకు తరలించారు.



విజిలెన్స్ అధికారులు పట్టుకున్న లారీ, టిప్పర్లు

# రోజోలి జలాశయం గేట్లు మార్చాలి

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 29 :**
రాజోలి ఆనకట్ట వద్ద ఉన్న కేసీ కెనాల్ ప్రధాన కాలువ హెడ్ స్లూయిస్ మరియు స్కవర్ వెండ్ గేట్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, వీటిని తక్షణమే పునరుద్ధరించాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కు నీటి సంఘం నాయకులు మరియు అధికారులు విజ్ఞప్తి చేశారు. ఆనకట్ట వద్ద ఉన్న గేట్లు దశాబ్దాల కాలం నాటివి కావడంతో పూర్తిగా తుప్పు పట్టిపోయాయి. దీనివల్ల గేట్లను ఎత్తడం, దించడం సిబ్బందికి అత్యంత కష్టతరంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో వీటిని ఇలాగే వదిలేస్తే, వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.సకాలంలో గేట్లను మార్చకపోతే సుమారు 52,000 ఎకరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం సాధ్యం కాదని, ఇది రైతుల పాలిట శాపంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే కొత్త గేట్లను అమర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేసికెనాల్ డిఇ పుల్లయ్య, ఏఈ జమాలవలి, కేసికెనాల్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కోనేటి హరినాథ్, ?నంద్యాల



రోజోలి జలాశయం గేట్లను పరిశీలిస్తున్న అధికారులు నీటి సంఘం అధ్యక్షులు

లోకేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్, శీర్ల నరసింహయ్య ఇడమడక నీటి సంఘం అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదవండి ఉత్తీర్ణత సాధించండి

**వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి ..**

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 29 :**
ప్రతి విద్యార్థి ప్రణాళికతో ఇష్టంతో చదివితే నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం కష్టమేమి కాదని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొర్రపాడు జిల్లా పరిషత్తు పాఠశాల లో గురువారం కలెక్టర్ ఆదేశానుసారం ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణారెడ్డి, ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్య అభ్యసన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏ విద్యార్థి ఒక ప్రణాళిక, బద్ధంగా చదువుతాడో ఆ విద్యార్థి, గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు, పేరు తెస్తూ



విద్యార్థికి బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఉన్నత ఉద్యోగాన్ని సాధిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహకరంగా పెన్నులు నోటు పుస్తకాలు అందించారు.అలాగే ఇటీవల మాక్ అసెంబ్లీ కి ఎంపికైన విద్యార్థి వీర మనోహర్ కు మంచి పెన్నును బహుకరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి.సుబ్బారెడ్డి, రఘు నాథరెడ్డి, రామకృష్ణ,చిట్టెపు రామ మునిరెడ్డి,మధీనా బీ,నీలావతి,వెంకట రమణ, ఎఫ్సీబా, జి.నరసింహులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



విద్యార్థులతో ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి

# తహసీల్దారు కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పరామర్శ

**నెల్లూరు (తెలుగోడు), జనవరి 29 :**
?కోవూరు మండల తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య సతీమణి చలంచర్ల స్వాతి మరణవార్త విన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నెల్లూరు రూరల్ మండలం ?ధనలక్ష్మి పురంలోని తహసీల్దారు నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



కోవూరు తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య సతీమణి స్వాతి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తదితరులు



కోవూరు తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తదితరులు

మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుబ్బయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. తహశీల్దార్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, పడుగుపాడు టిడిపి ఇన్చార్జ్ జెట్టి మదన్ రెడ్డి మరియు టిడిపి నాయకులు రాఖీ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ఆక్రమణలు తొలగించండి

**ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి.. ఫుట్పాత్ ఆక్రమణలు వెంటనే తొలగించండి.. ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..**

**మదనపల్లె (తెలుగోడు), జనవరి 29 :**
అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణంలోని ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్మెంట్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మదనపల్లెలో పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి పోలీస్ ఇతర శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన, బస్టాండుల మార్పు, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలు గుర్తించడం, ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ పరిస్థితులు, ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మళ్ళింపు మార్గాలు, బస్ రూట్లు, పార్కింగ్ సమస్యలు, ఎన్క్రోచ్మెంట్లు, వన్-వే విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రం మదనపల్లెకు మారడంతో వాహనాల పాదచారుల రాకపోకలు గణనీయంగా పెరిగాయని, ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, ప్రభుత్వ సంస్థలు, వాణిజ్య కేంద్రాలు కేంద్రీకృతమై ఉండటం వలన, రోడ్డు స్థలానికి డిమాండ్ పెరిగిందని, చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా, మదనపల్లి పట్టణం రవాణా వాహనాలు, రోజువారీ ప్రయాణికుల వాహనాలు అధికంగా వస్తుంటాయని, దీనికి అనుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు భద్రతా సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. పట్టణంలోని ఫుట్పాత్లపై వీధి వ్యాపారాలు, నియంత్రణ లేని పార్కింగ్, ఆక్రమణలు తొలగించే విధంగా చూడాలని ఆదేశించారు. మదనపల్లి పట్టణంలో పాఠశాలలు, కాలేజీలు, దూర ప్రాంత ఉద్యోగస్తులు, వివిధ రకాల పనులపై ప్రజల ప్రయాణం కారణంగా ట్రాఫిక్ అధికంగా ఉంటుందని, ఉదయం 8:30 నుండి 10:30 వరకు చాలా ఎక్కువ గాను, ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 అధికం గాను, సాయంత్రం 4:30 నుండి రాత్రి 7:30 చాలా ఎక్కువగాను, రాత్రి 7:30 నుండి రాత్రి 10:00 వరకు మధ్యస్థంగాను, 10:00 గంటల నుండి తక్కువగాను, భారీ ట్రక్కుల కదలికలు



ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

జరుగుతుంటాయని అధికారులు కలెక్టర్కు వివరించారు. బెంగళూరు రోడ్డు నెహ్రూ స్కూల్ నుండి సొసైటీ కాలనీ ద్వారా ఎన్టీఆర్ సర్కిల్ వరకు వాహనాలను మళ్లించేందుకు ప్రధాన రహదారుల్లో ఎన్క్రోచ్మెంట్లను, విద్యుత్ స్తంభాలు, తీగలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు చేపట్టే విధంగా చూడాలని మున్సిపాలిటీ, రెవిన్యూ, విద్యుత్తు, ఆర్టీసీ, పోలీస్ శాఖలకు సమన్వయం చేసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.
చిత్తూరు బస్టాండ్ను పుంగనూరురోడ్ లోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించి వాటి సాధ్యసాధ్యాలను పరిశీలించాలని, ఆర్టీసీబస్టాండ్ నుండి కడప, అనంతపురం వైపుకు వెళ్లే వాహనాలను రద్దీ వేళల్లో పట్టణంలోకి అనుమతించకుండా చౌడేశ్వరి కళ్యాణ మండపం నుండి రామారావు కాలనీ గొల్లపల్లి క్రాస్ మీదుగా వెళ్లే విధంగా చూడాలని, మల్లికార్జున సర్కిల్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు, ఎంఎస్ఆర్ థియేటర్ రోడ్డు ద్వారా, చిత్తూరు బస్టాండ్ నుండి చెంబకూరు రోడ్డు వయా హెచ్పీ గ్యాస్ ఆఫీస్ వరకు, శ్రీ మంజునాథ టెంపుల్ నుండి వయా కలెక్టరేట్ మీదుగా చిత్తూరు బస్టాండ్కు వన్-వే గాను, నో పార్కింగ్ జోన్లుగా సీటీఎం రోడ్, బెంగళూరు బస్టాండ్, సొసైటీ కాలనీ మూడు ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, వాటిని అమలు చేసే విధంగా సాధ్య సాధ్యాలను పరిశీలించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఆర్అండ్బి అధికారులు, ఆర్టీసీ డిఎం, ట్రాఫిక్ సిఐ, తదితరులు పాల్గొన్నారు.



డీలర్లతో సమావేశం నిర్వహిస్తున్న ఏవో అమర్నాథరెడ్డి

## ఎరువులను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలి

**దువ్వూరు మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి**

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 29 :**
ఎరువుల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర (ఎమ్మర్పి ధరలకే) ఎరువులను విక్రయించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎరువుల డీలర్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణం ముందు ఎరువుల నిల్వలు మరియు ధరలను తెలిపే సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. వీటిని ప్రతిరోజూ అప్డేట్ చేయవలసి ఉంటుంది.రైతులకు విక్రయించే ప్రతి ఎరువు బస్తాకు ఖచ్చితంగా రసీదు ఇవ్వాలని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా చర్యలు తప్పవు అన్నారు.
రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందినా తక్షణమే స్పందిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే డీలర్ల లైసెన్సులను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. అలాగే ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసి చైర్మన్ జిఎం రాజు

## రైతులు పాల ఉత్పత్తి పెంచాలి

**ఏఎంసి చైర్మన్ జిఎం రాజు ..**

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 29 :**
మండలంలోని రైతులు పాల ఉత్పత్తి పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎంసి చైర్మన్ జి.ఎం రాజు కోరారు. గురువారం స్థానిక మినీ మార్కెట్ యార్డులో దుకాణదారులు, రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పదిలక్షలు పాలు ఉత్పత్తి పెంచేందుకు రైతుల కృషి చేయాలి అన్నారు. రైతు సంఘాలుగా ఏర్పడి బ్యాంకు రుణాలు పొందాలన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించి దుకాణదారులు కూడా వ్యాపారస్తులకు సహకరించాలన్నారు. మినీ మార్కెట్ యార్డ్ ను మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు.



యూరియా పంపిణీ చేస్తున్న నేతలు

## సబ్సిడీతో యూరియా పంపిణీ

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 29 :**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో రైతులకు యూరియా పంపిణీ చేస్తుందని కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రఘు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వెంకటాచలం పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముద్దనపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో రైతులు కావాల్సిన ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ అధ్యక్షుడు మురళి, పంచాయతీ అధ్యక్షుడు భాస్కరాచారి, సుబ్రహ్మణ్యం నాయుడు, బాలాజీ, రఘు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు

## బంగారు కుటుంబాలు సాధననే లక్ష్యం

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 29 :**
ఇంజనీరింగ్ సంస్థ సహకారంతో బంగారు కుటుంబాల సాధననే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశల కృషి చేస్తున్నాడని ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని బంగారు కుటుంబాలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పీ -4 ద్వారా చిల్లర దుకాణాలు,ఎలక్ట్రికల్, చేనేత అల్లికలు, తదితర వాటికి బ్యాంకు రుణాలు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, సీతాపతి,రామ్మూర్తి, గుర్రప్ప, గంట్లప్ప గౌడు, కన్నన్ ,మహమ్మద్ రఫీ, విశ్వనాథ్, రవిరెడ్డి, విజయ్ రెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా సోషల్ మీడియా ప్రతినిధిగా లోకేష్ రెడ్డి నియామకం

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 29 :**
చిత్తూరు జిల్లా బిజెపి పార్టీ సోషల్ మీడియా ప్రతినిధిగా మండలంలోని మోద్దుల వంక గ్రామానికి చెందిన లోకేష్ రెడ్డి నియమితులయ్యారు. గురువారం చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీష్ నాయుడు, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్, అట్లూరి శ్రీనివాసులు నియమించారు. బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేశారు. సోషల్ మీడియాలో బిజెపికి సంబంధించిన అంశాలపై చురుగ్గా వ్యవహరిస్తున్నందున జిల్లా స్థాయి సోషల్ మీడియా ప్రతినిధిగా ఎంపిక చేశారు. అతని ఎంపిక పట్ల రామకుప్పం మండల బిజెపి అధ్యక్షులు రాణి జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి నాగరాజు, నరేంద్ర కుమార్, మండల బిజెపి కమిటీ హర్షం వ్యక్తం చేశారు.





అంతర్జాతీయ వార్తా పత్రిక దినోత్సవంలో పాల్గొన్న వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు

## ఘనంగా అంతర్జాతీయ వార్తా పత్రిక దినోత్సవం

**గుత్తి (తెలుగోడు), జనవరి 29:**
పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో గురువారం గుత్తి మండలం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వార్తా పత్రిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన ప్రతినిధులు యూట్యూబ్ ఛానల్ విలేకరులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాత్రికేయులు గద్దల మస్తానప్ప శ్రీకరం గోవిందరాజులు తన్నీరు శ్రీనివాసులు బాచి శ్రీధర్ పెద్దయ్య మహమ్మద్ రఫీ నిజాం సునీల్ నాగేంద్ర బాబు షేక్షావలి మోహన్ బాబు రాజు, భాష నరసింహులు తో పాటు పలువురు పాత్రికేయులు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు. పత్రికలను పనిచేస్తున్న ప్రతి విలేకరి నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలన్నారు. సమైక్యంగా సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేద్దామని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సీనియర్ మరియు జూనియర్ విలేకరులు పేర్కొన్నారు..




అంతర్జాతీయ వార్తా పత్రిక దినోత్సవం సందర్భంగా కేక్ కోస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు

## ఈహెచ్ఆర్ అమలుపై వైద్యాధికారులతో సమావేశం

### అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్..

**యాడికి (తెలుగోడు), జనవరి 29:**
ప్రభుత్వ వైద్యశాలల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈహెచ్ఆర్) అమలుపై సాధ్యాసాధ్యాలపై ట్రైనీ అసి స్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్ ఆధ్వర్యంలో గురువారం యాడికి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య అధికారి పరమేష్ తో సమావేశమయ్యారు. ఈహెచ్ఆర్ అమలులో యాడికి ప్రభుత్వ వైద్యశాలను పైలట్ ప్రాజెక్ట్ ఎంపికచే శారు. ఈహెచ్ఆర్ ఎంతవరకు అమలుచేయవచ్చు, దీనిపై అవగా హణ చర్యలు అమలులో అవరోధాలు వంటి విషయాలు చర్చించారు. ఈహెచ్ఆర్ అమలైతే ప్రతి రోగికి ఒక ఐడీనెంబర్ కేటాయింపు, కేస్ స్టడీ లాంటి అన్ని వివరాలు అందులో నమోదుచేస్తారు. చికిత్స కోసం రాష్ట్రంలోని ఏ వైద్యశాలకు వెళ్లినా పేషంట్ వివరాలు, రోగాలు గతంలో తీసుకున్న వైద్య చికిత్స లాంటి వివరాలన్నీ ఇందులో నమోదై ఉంటాయి. పైలెట్ ప్రాజెక్ట్ ఎంపికైన యాడికి ప్రభుత్వ వైద్యశాలలో ఈహెచ్ఆర్ అమలుపై స్వయంగా కంప్యూటర్లో వైద్యులు పరీక్షించిన వాటిని ఆధార్ నెంబర్ తో పాటు పేషంట్ సెల్ నెంబర్ నమోదు చేయడం పరిశీలించారు. ఈహెచ్ఆర్ అమలు అయితే రోగులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్. డాక్టర్ పరమేష్. సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్.పాల్గొన్నారు.



యాడికి ప్రభుత్వ వైద్యశాలలో ఈఎన్ఆర్ అమలుపై డాక్టర్‌ను విచారిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్



గౌతమేశ్వరాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీ గౌతమేశ్వర దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం

**గుత్తి (తెలుగోడు), జనవరి 29:**
గుత్తి ఆర్.ఎస్‌లోని ప్రసిద్ధి చెందిన శ్రీ గౌతమేశ్వర ఆలయంలోని స్వయంభు లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోరగయ్యలు వారి సంస్కృతి తో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నృత్యాలు చేస్తూ, పిల్లనగ్రోవి, డమరుకాలతో, పాటలతో అద్భుతమైన ప్రదర్శన చేసి, శివున్ని ప్రార్థిస్తూ సకాలంలో వర్షాలు పడాలని, అందరూ పాడిపంటలతో తులతూగాలని దీవించారు, వారు విన్యాసాలు చేస్తూ అక్కడ ఉన్న భక్తులను భక్తి పరవస్యంలో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పోతురెడ్డి, గురప్ప తదితరులు శివమాల ధరించిన స్వాములకు ఈ రోజు బిక్ష ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో దాదాపుగా 300 మంది శివ స్వాములు, శివ భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం శివ నామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో రైల్వే ఉద్యోగులు, గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు, కాశీవిశ్వేర ఆలయ భక్తులు, గౌతమేశ్వర ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న గొరగయ్యలు

## నూతన అంగన్వాడి కార్యాలయం ప్రారంభం

### జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికార అధికారి అరుణకుమారి..

**కనేకల్ (తెలుగోడు), జనవరి 29:**
కనేకల్ మండల పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సొల్లాపురం గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని గురువారం జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారిక అధికారి అరుణకుమారి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలు, బాలికల ఆరోగ్యం ,చదువు మరియు భవిష్యత్తును దెబ్బతీస్తాయని తెలిపారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాలికలకు 18 సంవత్సరాల లోపు, బాలురకు 21 సంవత్సరాల లోపు వివాహం చేయడం నిషేధమన్నారు. కాబట్టి బాలికల విద్యను ప్రోత్సహించాలని పిల్లల హక్కులను కాపాడేందుకు గ్రామ ప్రజలంతా కలిసి బాధ్యత తీసుకోవాలని, బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.
అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు సమగ్ర సేవలు అందించాలని ఆదేశించారు. గురువారం కణేకల్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలతో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై పీడీ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు విద్యాబోధన, మంచి అలవాట్లు నేర్పాలని సూచించారు. పిల్లలందరూ ఉదయం 9 గంటలకు కేంద్రానికి రావాలని, సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా కేంద్రంలోనే ఉండాలని స్పష్టం చేశారు. పిల్లలు స్నానం చేసి, శుభ్రమైన దుస్తులతో కేంద్రానికి వస్తున్నారా లేదా అనే విషయాన్ని గమనించాలని ఆదేశించారు.కేవలం రైమ్స్, ఏబీసీలు, 1–2–3లు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, వస్తువులను పంచుకోవడం, కేరింగ్ వంటి విలువలను కూడా నేర్పాలని తెలిపారు. టీవీల ద్వారా ఆడియో--విజువల్ పాఠాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.
జిల్లాలో ఎక్కడా సామ్, మామ్ పిల్లలు ఉండకూడదని, గర్భిణీలు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ సక్రమంగా అందించాలని ఆదేశించారు. కౌన్సెలింగ్, హోమ్ విజిట్లు అంగన్వాడీ కార్యకర్తల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి నెల మొదటి వారంలోనే టేక్ హోమ్ రేషన్ పంపిణీ పూర్తి చేయాలన్నారు.
హాజరు వివరాలు, టేక్ హోమ్ రేషన్ తదితర ప్రభుత్వ పథకాల వివరాలను ప్రభుత్వం అందించిన మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని



సొల్లాపురంలో నూతన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి అరుణ కుమారి

సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే సరుకుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, గుడ్లు నాణ్యత లేకపోయినా లేదా రేషన్‌లో పురుగులు ఉన్నా వెంటనే తిరస్కరించి ఫోటోలతో ఆధారాలు ఉంచుకోవాలని ఆదేశించారు. నాణ్యతలేని వస్తువులను స్వీకరిస్తే భవిష్యత్ తనిఖీల్లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిరోజూ కనీసం రెండు ఇళ్లను సందర్శించి తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం, ముఖ్యంగా ఆడపిల్లల చదువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. బాలికల విద్యే వారి భవిష్యత్తుకు బలమని తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. అంగన్వాడీ అంటే కేవలం భోజనం అందించడమే కాకుండా, బాలికల విద్య, భవిష్యత్తునుప్రోత్సహించడ మన్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మునగ చెట్లు, ఆకుకూరలు పెంచాలని ఆదేశించారు. నది సేవాలయాల్లో మహిళా పోలీసులు 11--16 ఏళ్ల లోపు బాలికల వివరాలతో రిజిస్టర్ నిర్వహించాలని, బాలికలు కనిపించకపోయినా లేదా వివాహ ప్రతిపాదనలు వస్తున్నట్లు తెలిసినా వెంటనే స్పందించాలని సూచించారు.
ప్రతి అంగన్వాడీ కేంద్రం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, రోజువారీ భోజనం, గుడ్లు, పాలు, గర్భిణీలకు అందించే రేషన్ ఫోటోలను అందులో షేర్ చేయాలని తెలిపారు.నూతన అంగన్వాడి భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు మెరుగైన పోషణ, విద్యా మరియు ఆరోగ్యసేవలుఅందుబాటులోకి వస్తాయని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి పునాది వంటివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి,శేషప్ప,వేణుగోపాల్ సాయి ప్రసాద్, రామ్మోహన్, గోవిందరాజులు, ప్రసాద్ , సత్తార్, సర్మస్, సోము మరియు గ్రామ ప్రజలు, మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రసరమ్యంగా సాగిన అష్టావధానం

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 29:**
అష్టావధానం తెలుగు సాహిత్యంలో ఒక మకుటం లాంటిది. ఎనిమిది మంది ప్రశ్నించేవారు ఏకకాలంలో సమాధానపరుస్తూ, అత్యున్నత ఏకాగ్రత, పాండిత్యంతో సాగే సాహిత్య ఆహ్లాద మనోరంజకంగా సాగే విన్యాసం. ప్రధానంగా భారతీయ సంస్కృతి, పురాణేతిహాసాలను ప్రతిబింబించే కళా రూపం. అనంతపురంలోని శారదా నగర్ నందు శ్రీ శృంగేరి శంకరమఠంలో వజ్రోత్సవ భారతి, ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అవధాన సప్తకము నిర్వహించారు. రెండు రోజులలో భాగంగా గురువారం నాడు ఉదయం 9 గంటలకు ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు నాలుగు విభాగాలుగా అవధాన కార్యక్రమాలను, యాగశాలలో హోమాలు నిర్వహించారు. యాగశాలలో గణపతి పూజ, గోపూజ, గణపతి హోమం ను నిర్వహించారు. అవధానంలో ఉదయం



యాగశాలలో పూజలు నిర్వహిస్తున్న పండితులు



అవధానం చేస్తున్న అవధానులు

డాక్టర్ బలుసు అపర్ణ, రాంబట్ల పార్వతీ శ్వర శర్మ, ఎర్రం శెట్టి ఉమామహేశ్వర్, విశ్వంత్, పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఆచార్య శలాక రఘునాథ శర్మ , మహాదేవ మణి, నరాలరామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ మాడుగుల ప్రపుల్ల రాసిన ఆకాశవాణిలో నా వాణి పుస్తక ఆవిష్కరణ చేశారు. అవగాహన కార్యక్రమానికిశలాక రఘునాథ ఆధ్వర్యంలో అవదాన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.
అవధాని ఆశువుగా పద్యాలు పూరించడం, సమస్యా పూరణం, వర్ణన, నిషిద్ధాక్షరి వంటి వివిధ అంశాలను ఒకే సమయంలో ప్రదర్శిస్తూ అవధాన కార్యక్రమా ఆహుతలకు రంజింప చేస్తూ శ్రవణానందాన్ని కలగజేశారు. కార్యక్రమంలో శంకరమఠం బ్రాంచ్ హెడ్ సత్య ప్రసాద్, మేనేజర్ మోహన్ రావు, అర్చకులు లతోపాటు ఆత్మీయ అతిథులు నరసింహన్, అనిల్ కుమార్, శ్యామసుందర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వంతో వృత్తికి వన్నెతెచ్చిన మల్లారెడ్డి

### 30న డివైఈఓ మల్లారెడ్డి ఉద్యోగ విరమణ సన్మానం .. భారీ ఏర్పాట్లు ..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 29:**
ఉపాధ్యాయ వృత్తికి వ్యక్తిత్వంతో వన్నెతెచ్చిన వివేకి...అక్షర ఆలయాల్లో ప్రేరణ నింపిన విహారి... సమయానికి సంస్కారం నేర్పిన సాహసి... మనసు నిర్మలమైన ఓ మహర్షి... గుండె విశాలమైన గురుదేవులు డివైఈవో గుత్తి డివిజన్, బెళుగుప్ప మండల విద్యాశాఖ అధికారి-1 పాటిల్ మల్లారెడ్డి రేపు 30 వ తేదీ శనివారం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని మండల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సొంత మండలం బెళుగుప్ప లోని చదువుకున్న పాఠశాలలో గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి, బెళుగుప్ప -1 మండల విద్యాశాఖ అధికారి హోదాలో పాటిల్ మల్లారెడ్డి ఉద్యోగ విరమణ సన్మానం పొందడం జీవితంలో మధురమైన స్మృతి. బెళుగుప్ప మండలంలోని యర్రగుడి గ్రామంలో జన్మించిన పాటిల్ మల్లారెడ్డి బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించి, ఉపాధ్యాయ వృత్తిని పొంది, ఎంఈఓ, డివైఈవో గా ఉద్యోగ వృత్తిలో తమదైన ముద్ర వేసుకున్న మల్లారెడ్డి ఇతరులకి ఆదర్శం.. ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలను చేర్చి, విద్యాశాఖలో అధికారిగా ఉంటూ అధికారిగా ఆజ్ఞలు వేయడం కాకుండా క్రింది స్థాయి ఉద్యోగులకు అండగా నిలిచి తమదైన శైలిలో వారితో పని పూర్తి చేయించేవారు. విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ ఆయనకు సాటి లేరు.. గత సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 550 మార్కులు సాధించిన ఐదు మంది విద్యార్థులను సొంత ఖర్చులతో బెంగళూరు నుండి హైదరాబాదుకు విమాన ప్రయాణాన్ని చేయించి ఆ విద్యార్థులలో మరువలేని తీపి జ్ఞాపకాన్ని



డివైఈవో, ఎంఈఓ 1 పాటిల్ మల్లారెడ్డి

నిలిపారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. అటు విద్యార్థులలోనూ, ఇటు ఉపాధ్యాయులలోనూ ఉన్నతమైన అధికారిగా నిలిచిన డివైఈవో మల్లారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని మండల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రేపు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెళుగుప్ప క్రీడా మైదానంలో ఘనంగా ఏర్పాట్లుచేశారు.



సన్మాన సభా వేదిక ఏర్పాట్లు చేస్తున్న మండల



పోలీసుల అదుపులో ఉన్న కారు

## మత్తు పదార్థం వాడి హల్చల్

### పోలీస్ అదుపులో వ్యక్తులు.

**యాడికి (తెలుగోడు), జనవరి 29:**
యాడికి మండల పరిధిలోని కోనలో గుత్తి గ్రామానికి చెందిన అజయ్ రాజ్. ఆదిత్య శర్మతోపాటు ఒకికొందరు ఓ కారులో కోనలో మత్తు పదార్థాలు వాడి ఆల్చల్ చేయడంతో పోలీసులను చూసి పరుగులు తీశారు. పోలీసులకు అనుమానం వచ్చి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పోలీస్ స్టేషన్లకు తీసుకొచ్చి విచారణ చేపట్టారు. అయితే వీరు మత్తు పదార్థం ఉపయోగించడంతో ఈ మత్తు పదార్థం వీరు అమ్మేవారా లేక వీరికి ఎలా వచ్చింది వీటిపై యాడికి సీఐ శ్రీనివాసులు పోలీస్ స్టేషన్లో విచారణ చేపట్టారు. తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి కి సమాచారం తెలపడంతో వెంటనే యాడికి పోలీస్ స్టేషన్‌కి వచ్చి పట్టుపడిన ఇద్దరిని విచారణ కోసం తాడిపత్రికి తరలించారు. డ్రగ్స్ వీరికి ఎలా వచ్చింది వీరి వెనక ఎవరున్నారు అని విచారణ చేపడుతున్నారు. అయితే సోషల్ మీడియా కొన్ని ఛానల్లో వీరు ఉపయోగించిన కారు అద్దంపై ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండడంతో ఇది పెద్ద ఇష్యూ గా చక్కర్లు కొట్టింది అయితే ఆ ఎమ్మెల్యే స్పందించి ఎమ్మెల్యే స్టిక్కర్ జిరాక్స్ చేయించి నకు తెలియకుండా గుత్తి పట్టడానికి చెందిన అజయ్ ఉపయోగించుకుంటున్నాడని నకు దొరికిన వారితో ఎలాంటి సంబంధం లేదు అలాగే టిడిపి పార్టీకి ఏ సంబంధం లేదని ఎమ్మెల్యే సోషల్ మీడియా ద్వారా తెలిపారు ఇలాంటి వారిపై పోలీసులు కఠినంగా శిక్షించాలని వారు కోరారు. అయితే పోలీసులు డ్రగ్స్ పదార్థం పై వీటిపై పూర్తి విచారణ చేసి ఈ పదార్థం ఎక్కడి నుండి వస్తున్నది ఎవరు ఎవరికి ఇస్తున్నారు అని పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నారు.




గ్రూప్ టు ఫలితాలలో సబ్ రిజిస్టర్ ఉద్యోగాన్ని పొందిన ఉపాధ్యాయుడు బెళుగుప్ప కె.వి కవిరాజు...

## ఉద్యోగాల కల్పనలో రారాజు కవిరాజు...


### సంకల్పం ముందు వైకల్యం ఓడింది.. ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ గ్రూప్ -2 లో సబ్ రిజిస్టర్ ఉద్యోగం..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 29:**
పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నైనా సాధించవచ్చునని ఉపాధ్యాయుడు కవిరాజు మరోసారి రుజువు చేస్తూ, ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ, గ్రూప్ 2 ఫలితాలలో సబ్ రిజిస్టర్ ఉద్యోగాన్ని సంపాదించి... ఉద్యోగాల కల్పనలో రారాజుగా... కవిరాజు నిలిచారు.. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన బెళుగుప్ప కు చెందిన కురుబ శ్రీనివాసులు, యశోద దంపతుల కుమారుడు కవి రాజు ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో సబ్ రిజిస్టర్ ఉద్యోగాన్ని పొంది శభాష్ అనిపించుకున్నాడు. చిన్ననాటి నుండే వైకల్యంతో బాధపడుతూ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ చదువుపై ఉన్న మమకారం, పట్టుదల, దృఢ సంకల్పంతో ఆర్డిటి సంస్థ వారి సహకారంతో ఉన్నత చదువులు కొనసాగించాడు. కొన్ని సందర్భాల్లో ఆరోగ్యం సహకరించకపోయిన, సరస్వతీ దేవి కటాక్షంతో చదివి 2012 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తికి ఎంపికయ్యాడు. కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూనే గ్రూప్ 1 కు సిద్ధమై ఎంపీడీవో ఉద్యోగాన్ని పొందాడు. అయితే కొన్ని అనివార్య కారణాలతో ఎంపీడీవో పదవిని వదిలి మరలా ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగాడు. పట్టువదలని విక్రమార్కుడిలా మరల గ్రూప్ -2 కు సన్నద్ధమై ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో కవిరాజు సబ్ రిజిస్టర్ ఉద్యోగాన్ని పొందాడు. దీంతో తల్లిదండ్రులు కెవి. శ్రీనివాసులు, కెవి. యశోద, చెల్లెలు రేఖ కుటుంబంలో ఆనందం వెల్లువిరిసింది. పట్టుదల సంకల్పం ఉంటే దేన్నైనా సాధించవచ్చునని కవిరాజు మరోసారి రుజువు చేశాడు. ఆ భగవంతుడు కవి రాజుకు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చి, ఉద్యోగ జీవితంలో ఒడిదుడుకులు లేకుండా కొనసాగాలని ఆత్మీయులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా కవిరాజు మాట్లాడుతూ తాను ఈ స్థాయికి చేరుకోవడానికి సహకారం అందించిన ఆర్డిటి సంస్థతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపాడు..

## రేపు 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక

**రోళ్ల (తెలుగోడు), జనవరి 29:**
స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు 19 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ ప్రసాద్, ఎ పి ఓ ఓబుళప్ప తెలిపారు. మండలం లో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం నెల రోజులుగా అధ్యాయనం చేసిన నివేదికను చదివి వినిపించడం జరుగుతుందన్నారు.జిల్లా స్థాయి అధికారులు సమక్షంలో జరిగే ప్రజావేదికకు ప్రజాప్రతినిధులు సంబందింత అధికారులు, రైతులు,రైతుకూలీలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ




వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.

# యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్



కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు.

# హైప్ క్రియేట్ చేసినా..ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం




సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్ .......

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్‌ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మకం పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా

# అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం



తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్ పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

# ఒప్పకోకుంటే లేచి పోదామనుకున్నాం



పెళ్లి వార్తలపై షికింగ్ విషయాలు చెప్పిన కీర్తి సురేశ్

'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది.

పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.